**RBI/DBR/2015-16/18**

**Master Direction DBR.AML.BC.No.81/14.01.001/2015-16**

**ఫిబ్రవరి 25, 2016**

**(ఏప్రిల్ 20, 2018 వరకు నవీకరించబడినది)**

# మీ వినియోగదారుని తెలుసుకోండి (Know Your Customer, K Y C) మార్గదర్శకాలు, 2016 – సమగ్ర మార్గదర్శకాలు

ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ చట్టం, 2002 (పి ఎమ్ ఎల్, PML మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్) నిబంధనలు, 2005 అనుసారం, నియంత్రిత సంస్థలు (రెగ్యులేటెడ్ ఎంటిటీస్, ఆర్ ఇలు, R Es) ఏదేని లావాదేవీ జరిపేముందు, ఖాతా సంబంధిత లేక ఇతర విధానాలద్వారా, వినియోగదారుని గుర్తించుటకొరకు కొన్ని చర్యలు చేపట్టి, వారి లావాదేవీలను పరిశీలిస్తూ ఉండవలెను. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ చట్టం, 2002 మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీ-లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్) నిబంధనలు, 2005 లోని అంశాలు, ఎప్పటికప్పుడు సవరించిన విధంగా, అమలు పరుచుటకు అవసరమైన అన్ని చర్యలు (అట్టి సవరణల అమలుకు జారీచేసిన కార్యాచరణ ఆదేశాలతో సహా), చేపట్టవలెను. PML రూల్స్‌లో, గజెట్ నోటిఫికేషన్ GSR 538 E జూన్ 1, 2017 ద్వారా మరియు ఆతదుపరి చేసిన సవరణలకు అనుసారంగా ఈసమగ్ర మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. [జస్టిస్ కె ఎస్ పుట్టస్వామి (విశ్రాంత) మరియు మరొకరు Vs. యూనియన్ ఆఫ్ ఇండియా, డబ్ల్యు. పి (సివిల్) 494 / 2012 మొ. ఆధార్ కేసులలో, మాననీయ ఉన్నత న్యాయస్థానం తీర్పుకులోబడి]

**2.** తదనుసారంగా, సెక్షన్ 35 A, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 మరియు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, (సహకార సంఘాలకు వర్తించేమేరకు) (అందులోని సెక్షన్ 56 తోసహా) తమకు దఖలుపరచబడిన అధికారాలతో; మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్) నిబంధనలు 2005, నిబంధన 9 (14) క్రింద రిజర్వ్ బ్యాంక్ ఈ క్రింద నిర్దేశించిన మార్గదర్శకాలు, ప్రజాహితం దృష్ట్యా జారీ చేయుట అవసరమని తలచిన కారణంగా, ఇందుమూలముగా జారీచేసినది.

## అధ్యాయం- I

## ప్రారంభిక

**1. సంగ్రహ శీర్షిక మరియు ఆరంభము**

(a) ఈ మార్గదర్శకాలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (మీ వినియోగదారుని తెలుసుకోండి) మార్గదర్శకాలు, 2016 అని పిలవబడతాయి.

(b) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించినప్పటినుండి, ఇవి అమలులోకి వస్తాయి.

**2. వర్తింపు**

(a) ప్రత్యేకంగా పేర్కొంటేతప్ప, ఈ మార్గదర్శకాలు, రిజర్వ్ బ్యాంకుచే నియంత్రించబడుతున్న, అన్ని సంస్థలకూ వర్తిస్తాయి.

(b) విదేశాలలో గల ఆర్ ఇ ల శాఖలకు, వారి యాజమాన్య ఆధిక్యతగల, అనుబంధ సంస్థలకు, ఆదేశంయొక్క చట్టాలను అతిక్రమించనంతమేరకు, వర్తిస్తాయి. అయితే:
అచ్చట అమలులోనున్న చట్టాలు, ఈ మార్గదర్శకాల అమలును నిషేధిస్తే, ఆసంగతి, రిజర్వ్ బ్యాంక్ దృష్టికి తేవలెను.ఆ దేశంలోని కె పై సి / ఏ ఎమ్ ఎల్ (KYC/AML) ప్రమాణాలు, మరియు రిజర్వ్ బ్యాంక్ ప్రమాణాలు భిన్నంగా ఉన్నట్లయితే, ఆర్ ఇ ల శాఖలు / అనుబంధ సంస్థలు, ఆ రెంటిలోనూ కఠినతరమైనవి అమలు పరచవలెను.
విదేశాలలో స్థాపించబడిన బ్యాంకుల శాఖలు / అనుబంధ సంస్థలు, రిజర్వ్ బ్యాంక్ లేక ఆదేశపు నిబంధనలలో కఠినతరమైనవి పాటించవలెను.
కానీ, ఈ నియమం, సెక్షన్ 23, అధ్యాయం vi లో ప్రస్తావించిన 'చిన్న ఖాతాలకు' వర్తించదు.

**3. నిర్వచనాలు**

ఈ మార్గదర్శకాలలో పదాలు, సందర్భోచితంగా మరొక భావం సూచిస్తేతప్ప, ఈ క్రింది అర్థాలు కలిగి ఉంటాయి:

(a) ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ చట్టం, 2002 మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్) నిబంధనలు, 2005 క్రింద పదాల నిర్వచనం:

i. ఆధార్ సంఖ్య - సబ్-సెక్షన్ (a) సెక్షన్ 2 ఆధార్ (టార్గెటెడ్ డెలివరీ ఆఫ్ ఫైనాన్షియల్ అండ్ అదర్ సబ్సిడీస్, బెనెఫిట్స్ అండ్ సర్వీసెస్) చట్టం, 2016 లో (ఇకపై 'ఆధార్ చట్టం' అని పేర్కొనబడుతుంది) తెలిపిన యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (UIDAI), వ్యక్తుల మరియు బయోమెట్రిక్ వివరాల ఆధారంగా పై చట్టంక్రింద జారీ చేసిన సంఖ్య.

వివరణ 1: ఆధార్ చట్టంప్రకారం, ప్రతి పౌరుడు, ఆధార్ నంబర్ పొందుటకు అర్హులు.

వివరణ 2: వ్యక్తిగత గుర్తింపుకు, చిరునామా రుజువుకు, ఆధార్ ఉపయోగిస్తుంది.

ii. "చట్టం"' మరియు "నిబంధనలు" - వరుసగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ చట్టం, 2002 మరియు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్) నిబంధనలు, 2005, మరియు వాటికి చేయబడ్డ సవరణలు.

iii. "ప్రమాణీకరణ" (authentication) - సబ్-సెక్షన్ (c) సెక్షన్ 2 ఆధార్ చట్టంక్రింద, వ్యక్తుల మరియు వారి బయోమెట్రిక్ వివరాలతో సహా ఆధార్ నంబరు, సెంట్రల్ ఐడెంటిటీస్ డాటా (CIDR) రెపాజిటరీకి సమర్పించిన వివరాలు, వారివద్దగల డాటాతో సరిచూసి, నిజమా కాదా అని ధృవీకరించుట.

iv. లబ్ధికి హక్కుదారు (బెనెఫిషియల్ ఓనర్, beneficial owner) –

(a) **వినియోగదారుడు ఒక కంపెనీ అయిన సందర్భంలో**, యజమాని హోదాలో, లేక మరో విధంగా, ఒంటరిగా లేక మరొకరితోకలిసి / ఒకరు లేక ఎక్కువ చట్టసమ్మతమైన వ్యక్తులద్వారా, కంపెనీపై నియంత్రణాధికారము గల సహజమైన వ్యక్తి/వ్యక్తులు. (natural erson/s)

వివరణ: ఈ క్లాజ్ కు సంబంధించి -

"నియంత్రణాధికారము" అనగా, 25% షేర్లు, మూలధనం లేక లాభాలపై హక్కు కలిగియుండుట. "నియంత్రణ" అనగా, అధిక సంఖ్య డైరెక్టర్లను నియమించుట, లేక షేరుహోల్డింగ్ ఆధారంగా, యాజమాన్య నిర్ణయాలు / యాజమాన్య హక్కులు / లేక షేర్‌హోల్డర్ల ఒప్పందాలు / వోటింగ్ ఒప్పందాలు నియంత్రించే హక్కు.

(b) **వినియోగదారుడు భాగస్వామ్య సంస్థ అయినప్పుడు,** యజమాని హోదాలో, ఒంటరిగా లేక మరొకరితోకలిసి / ఒకరు లేక ఎక్కువ చట్టసమ్మతమైన వ్యక్తులద్వారా,

(juridical persons) భాగస్వామ్యంలో 15% మూలధనం లేక లాభాలపై స్వంత హక్కు /యోగ్యత కలిగియున్న వ్యక్తి.

(c) **వినియోగదారుడు, 'నమోదుకాని సంస్థ' లేక 'వ్యక్తుల సమూహం' (body of individuals)** అయినప్పుడు, ఒంటరిగా లేక మరొకరితోకలిసి / ఒకరు లేక ఎక్కువ చట్టసమ్మతమైన వ్యక్తులద్వారా, అట్టి సంస్థ / సంఘముయొక్క 15 % ఆస్తి, మూలధనం / లాభాలపై హక్కు / అర్హత గల వ్యక్తి.

వివరణ: ఈ క్లాజుకు సంబంధించి - 'వ్యక్తుల సమూహం' అనగా, సంఘాలతో కలిపి. పైన తెలిపిన (a),(b), (c) క్లాజులక్రింద సహజమైన వ్యక్తిని గుర్తించలేని సందర్భంలో, గరిష్ఠ అధికారి పదవిలోగల సహజమైన వ్యక్తి (natural person).

(d) **వినియోగదారుడు, ఒక ధర్మనిధి (trust)** అయినప్పుడు, ఆనిధి స్థాపకుడిని, ధర్మకర్తను ట్రస్టులో, 15% కన్నా ఎక్కువ వాటాగల లబ్ధిదారులను గుర్తించాలి. మరియు ట్రస్టుపై పరంపరాధికారము గల లేక హక్కుగల ఇతర సహజవ్యక్తులు.

v. "బయోమెట్రిక్ సమాచారం" (biometric Information) - సెక్షన్ 2 (g) ఆధార్ చట్టంలో నిర్వచించినట్లు, ఫొటోగ్రాఫ్, వేలిముద్ర, కనుపాప స్కాన్ లేక వ్యక్తికి సంబంధించి, ఆధార్ (ఆతెంటికేషన్) నిబంధనలు నిర్దేశించిన ఇతర జీవ విశేషతలకు (biological attributes) సంబంధించిన వివరాలు

vi. "సెంట్రల్ ఐడెంటిటీస్ డాటా రెపాజిటరీ" (Central Identities Data Repository, CIDR) – ఆధార్ చట్టం, సెక్షన్ 2 (h) లో నిర్వచించిన ఒకటి లేక ఎక్కువ ప్రాంతాలలో గల కేంద్రీయ, జన సంబంధిత, బయోమెట్రిక్ (Demographic and biometric) మరియు ఇతర వివరాల డాటాబేస్.

vii. "సెంట్రల్ KYC రెకార్డ్స్ రెజిస్ట్రీ" (CKYCR) – నిబంధనలలో, 2 (1) (aa) రికార్డులు స్వీకరించుట, దాచిఉంచుట, సంరక్షించుట మరియు KYC రికార్డులను డిజిటల్ మాధ్యమంలో వెలికితీసుటకు ఏర్పరచిన సంస్థ.

viii. "డెమోగ్రాఫిక్ సమాచారం" (Demographic Information) – ఆధార్ చట్టం సెక్షన్ 2 (k) ప్రకారం, ఆధార్ సంఖ్య జారీచేయుటకు నిబంధనానుసారం అవసరమైన పేరు,

జన్మతేదీ, చిరునామా ఇతర వివరాలు. అయితే, జాతి, మతం, కులం, తెగ, స్వజాతీయత, హక్కుల వివరాలు, ఆదాయం లేక వైద్య చరిత్ర కలిగి ఉండవు.

ix. "నిర్దేశిత డైరెక్టర్" (Designated Director) – చాప్టర్ iv, పి ఎంఎల్ చట్టం మరియు నిబంధనల అనుపాలనకై, ఆర్ ఈ నిర్దేశించిన, క్రింద సూచించిన వ్యక్తులు:

ఆర్ ఈ కంపెనీ అయినట్లయితే, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడిన మ్యానేజింగ్ డైరెక్టర్ లేక పూర్తికాల డైరెక్టర్. ఆర్ ఇ, భాగస్వామ్య సంస్థ అయితే, నిర్వాహక భాగస్వామి (Managing Partner),ఆర్ ఇ, యాజమాన్య సంస్థ అయితే, యజమాని, ఆర్ ఇ ధర్మ నిధి అయితే, ధర్మకర్త,ఆర్ ఇ, నమోదుకాని సమితి లేక వ్యక్తుల కూటమి అయితే, ఆర్ ఇ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తి. మరియు సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులయితే, నిర్దేశిత డైరెక్టరుగా నియమించబడిన, సీనియర్ మానేజర్.

వివరణ: ఈ క్లాజు కొరకై, "మానేజింగ్ డైరెక్టర్", "పూర్తికాల డైరెక్టర్" అన్న పదాలు, కంపెనీస్ చట్టం, 2013లో కలిగిన అర్థం కలిగి ఉంటాయి.

x. "ఎన్‌రోల్‌మెంట్ నంబర్" (Enrollment Number) – ఆధార్ (ఎన్‌రోల్‌మెంట్ మరియు నవీకరణ) నిబంధనలు, 2016 సెక్షన్ 2 (1) (j) క్రింద, పౌరులకు కేటాయించిన 28 సంఖ్యలుగల ఎన్‌రోల్‌మెంట్ నంబరు.

xi. "ఇ-కె వై సి అతెంటికేషన్ సౌకర్యం" (e-KYC authentication procedure) – ఆధార్ (ఎన్‌రోల్‌మెంట్ మరియు నవీకరణ) నిబంధనలు, 2016లో తెలిపినట్లు, ఆధార్ నంబరు గల వ్యక్తుల కోరికపై, బయోమెట్రిక్ మరియు/లేదా ఆధార్ నంబర్ సి ఐ డి ఆర్ చే ప్రమాణీకరించబడుట. ఇ-కె వై సి వివరాలు, లావాదేవీ ధృవీకరించిన మరికొన్ని సాంకేతిక వివరాలతో డిజిటల్ సంతకం చేసిన రశీదు తిరిగి ఈయవలెను.

xii. "గుర్తింపు సమాచారం" (Identity Information) – ఆధార్ చట్టం, సెక్షన్ 2, సబ్-సెక్షన్ (n) లో నిర్వచించినట్లు, ఒక వ్యక్తియొక్క ఆధార్ నంబర్, బయోమెట్రిక్ సమాచారం, మరియు వ్యక్తిగత సమాచారం.

xiii. "లాభాపేక్షలేని సంస్థలు" (Non-profit Organisations) – సొసైటీల నమోదు చట్టం, 1860; లేక అదేరకమైన రాష్ట్ర చట్టం; లేక సెక్షన్ 8 కంపెనీల చట్టం, 2013 క్రింద, ధర్మనిధి లేక సమితిగా నమోదయిన సంస్థ / వ్యవస్థ

xiv. "అధికారికంగా ఆమోదపాత్రమైన పత్రం" (Officially Valid Document, OVD) - పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఎలక్షన్ కమిషన్ జారీచేసిన వోటరు గుర్తింపు కార్డ్; NREGA చే జారీచేయబడి, రాష్ట్ర ప్రభుత్వ అధికారిచే సంతకం చేయబడిన, జాబ్ కార్డ్; నేషనల్ పాప్యులేషన్ రెజిస్టర్‌చే జారీ చేయబడి, పేరు, చిరునామా వివరాలుగల పత్రం.

వివరణ: ఈ క్లాజ్ కొరకు, పత్రంలోని పేరులో మార్పు ఉన్నా, వివాహ ధృవీకరణ పత్రం, పేరు మార్పును ప్రకటిస్తూ చేసిన గజెట్ నోటిఫికేషన్ జత చేసినయెడల, అధికారిక అమోదపాత్రమైన పత్రంగా పనికివస్తుంది.

xv. "వ్యక్తి" (Person) - చట్టంలో నిర్దేశించిన ఈ క్రింది అర్థాలు కలిగి ఉంటుంది.

ఒక వ్యక్తి, హిందు అవిభాజిత కుటుంబం, ఒక కంపెనీ, ఒక సంస్థ,ఒక సమితి లేక వ్యక్తుల సంఘం (నమోదయినా కాకపోయినా); పైన (a) నుండి (e) నిర్వచనం క్రిందికి రాని, చట్టబద్ధతగల కృత్రిమ వ్యక్తులు (artificial juridical person); పైన (a) నుండి (f) లో నిర్వచించిన స్వంత లేక నియంత్రణలో ఉన్న సంస్థ, కార్యాలయం, శాఖ.

xvi. "ప్రిన్సిపల్ ఆఫీసర్" (Principal Officer) – నిబంధన 8 అనుసరించి, సమాచారం సమర్పించుటకు, ఆర్ ఇ చే నిర్దేశించబడిన అధికారి.

xvii. "రెసిడెంట్" (Resident) - ఆధార్ చట్టం, సెక్షన్ 2, సబ్ సెక్షన్ (v) ప్రకారం, ఆధార్ నమోదుకు దరఖాస్తు తేదీకి ముందు 12 నెలలలో, మొత్తం కలిపి 182 రోజులు, అంతకు ఎక్కువ సమయం, భారతదేశంలో నివసించిన వ్యక్తి.

xviii. "అనుమానాస్పద లావాదేవీ" (suspicious transaction) –సదుద్దేశంకల వ్యక్తికి, ఈ క్రింది అనుమానాలకు దారితీసే నగదు లావాదేవీ (జరిగినా, జరుపుటకు ప్రయత్నం చేసినా); సొమ్ము, (విలువ ఎంతయినా గాని) చట్టం యొక్క షెడ్యూలులో పేర్కొన్న నేర చర్యలద్వారా సంపాదించినదని అనుమానము;లావాదేవీ అసాధారణ మరియు అవసరానికి మించి జటిల పరిస్థితులలో జరిగినదని సందేహం

కలిగినప్పుడు; లావాదేవీకి తగిన కారణం, ప్రయోజనం లేనప్పుడు;లావాదేవీ, ఉగ్రవాద చర్యలకు ధనసహాయం కొరకని అనుమానం కలిగినప్పుడు.

వివరణ: ఉగ్రవాదచర్యలకు ధనసహాయమనగా:-

ఉగ్రవాదంతో ముడిపడిన / సంబంధము కలిగిన లావాదేవీలు, లేక ఒక ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థ, ఉగ్రవాద చర్యలకు వినియోగించే సొమ్ముకు సంబంధించిన లావాదేవీలు లేక ఉగ్రవాద చర్యలకు ధనసహాయం చేయుట లేక చేయుటకు ప్రయత్నించుట.

xix. "చిన్న ఖాతా" (Small Account) – ఈ క్రింది షరతులతోకూడిన పొదుపు ఖాతా:

a. ఒక ఆర్థిక సంవత్సరంలో, చేసిన అన్ని జమలూ (credits) కలిపి, రూ. 1 లక్షకు మించరాదు.

b. ఒక నెలలో తీసుకొన్న నగదు / బదిలీలు రూ. 10 వేలకు మించరాదు. మరియు,

c. ఖాతాలో నిల్వ ఎప్పుడూ రూ. 50,000 మించరాదు.అయితే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, సంక్షేమ పథకాల సొమ్ము, సేకరణకై చెల్లించిన ధనము, ఈపరిమితి లోనికి రావు.

xx. "లావాదేవీ" (transaction) - కొనుట, అమ్ముట, రుణం, తాకట్టు, బహుమతి, బదిలీ, బట్వాడా లేక ఇవి జరుపుటకు ఏర్పాట్లు, ఈ క్రిందివాటితో సహా:

ఖాతా తెరుచుట; నగదుగా లేక చెక్, పేమెంట్ ఆర్డర్, ఇతర సాధనాలు ఎలక్ట్రానిక్, భౌతికంగా గాని ఇతర మార్గాలలో సొమ్ము (ఏ కరెన్సీలోగాని) డిపాజిట్ / విత్‌డ్రావల్ /మారకం లేదా బదిలీ చేయుట. సేఫ్టీ డిపాజిట్ బాక్స్ లేక ఇతరమైన సేఫ్ డిపాజిట్; ధన సంబంధిత బాంధవ్యము కలిగియుండుట; ఒప్పంద రీత్యా / చట్టరీత్యా, పుర్తిగాగాని కొంతభాగంకానీ సొమ్ము తీసుకొనుట/ చెల్లించుట; లేక చట్టపరమైన వ్యక్తిని లేదా ఒప్పందాన్ని స్థాపించుట / సృష్టించుట

xxi. “అవును / కాదు ప్రమాణీకరణ సౌకర్యం” (Yes/No Authentication facility) – ఆధార్ (ఆతెంటికేషన్) నిబంధనలు 2016, ప్రకారం ఆధార్ నంబరు గల వ్యక్తుల కోరికపై, గుర్తింపు సమాచారం మరియు / లేదా ఆధార్ నంబర్, సి ఐ డి ఆర్ వద్దగల సమాచారంతో సరిచూసి, సి ఐ డి ఆర్‌చే ప్రమాణీకరించబడుట. సి ఐ డి ఆర్

అవును/కాదు అని డిజిటల్ సంతకం గలిగిన ధృవీకరణ, లావాదేవీకి సంబంధించిన ఇతర సాంకేతిక వివరాలతోబాటు పంపుతారు. దీనిలో గుర్తింపు సమాచారం ఉండదు.

(b) ఈ మార్గదర్శకాలలోని పదాలు, సందర్భోచితంగా వేరయితేతప్ప, ఈ క్రింది అర్థాలు కలిగి ఉంటాయి:

i. "కామన్ రిపోర్టింగ్ స్టాండర్డ్స్" (Common Reporting Standards, CRS) - కన్వెన్షన్ ఆన్ మ్యూచువల్ అడ్మినిస్ట్రేటివ్ ఆసిస్టెన్స్ ఇన్ టాక్స్ మేటర్స్ (Convention on Mutual Administrative Assistance in Tax Matters), నిబంధన 6 క్రింద, సమాచార బదిలీకి పరస్పర అంగీకారంతో సంతకంచేసిన ఒప్పందంలో నిర్దేశించిన ప్రమాణాలు.

ii. "ఖాతాదారు" (Customer) - నియంత్రిత సంస్థతో (ఆర్ ఇ, Regulated entity, RE) ఆర్థిక లావాదేవీలు జరుపుతున్న వ్యక్తి (ఎవరి తరఫున లావాదేవీ జరుపుతున్నాడో, ఆవ్యక్తితో సహా)

iii. "వాక్-ఇన్ వినియోగదారుడు" (Walk-in Customer)- ఆర్ ఇ లో ఖాతా లేకున్నా, లావాదేవీ జరుపుతున్న వ్యక్తి.

iv. "కస్టమర్ డ్యూ డిలిజెన్స్" (సి డి డి, Customer Due Diligence, CDD) – ఖాతాదారును, సొంత లబ్ధిదారును గుర్తించుట, ధృవపరచుకొనుట

v. "ఖాతాదారు గుర్తింపు" (Customer Identification) – సి డి డి ప్రక్రియ పాటించుట.

vi. "ఎఫ్ ఏ టి సి ఏ" (FATCA, అమెరికా సంయుక్త రాష్ట్రాల ఫారిన్ అకౌంట్ టాక్స్ కాంప్లయన్స్ ఏక్ట్) - దీని అనుసారం, విదేశీ ఆర్థిక సంస్థలు, యు ఎస్ పన్ను చెల్లింపుదారులు, లేక వారు అధికభాగస్వామ్యంగల విదేశీ సంస్థల, ఆర్థిక లావాదేవీల గురించి నివేదించవలెను.

vii. "ఐ జి ఏ" (IGA) –ఎఫ్ ఏ టి సి ఏ అమలుకు, అంతర్జాతీయ పన్నుల చెల్లింపు మెరుగుపరచుటకు, భారత ప్రభుత్వానికి, యు ఎస్ ప్రభుత్వానికి మధ్యగల ఒప్పందం.

viii. "కె వై సి టెమ్ప్లేట్స్" (KYC Templates) – వ్యక్తులకు, చట్టబద్ధ సంస్థల కె వై సి వివరాలు సేకరించి, సి కె వై సి ఆర్‌కు నివేదించుటలో తోడ్పడుటకు తయారుచేయబడినవి.

ix. "ప్రత్యక్షంగాలేని ఖాతాదారులు" (Non-face-to-face customers) – ఆర్ ఇ ల శాఖలను / కార్యాలయాలను దర్శించకుండా, అధికారులతో సమావేశం కాకుండా, ఖాతా తెరిచిన వ్యక్తులు.

x. "ఆన్‌గోయింగ్ డ్యూ డిలిజెన్స్" (Ongoing Due Diligence) - ఖాతాదారు స్థాయికి, ఆర్థిక వనరులకు, తగినట్లుగా లావాదేవీలు ఉన్నాయని నిర్ధారించుకొనుటకు, నిరంతర పర్యవేక్షణ.

xi. "సమయానుక్రమ నవీకరణ" (Periodic Updation) – సి డి డి ప్రక్రియ క్రింద సేకరించిన గణాంకాలు, సమాచారం, ఎల్లప్పుడూ నూతనంగా నిర్వహించుటకు, రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించిన కాల అవధులలో, సమీక్షించుట.

xii. "పొలిటికల్లీ ఎక్స్పోస్డ్ పెర్సన్స్" (Politically Exposed Persons) - ప్రస్తుతం లేక గతంలో, విదేశాలలో ప్రముఖమైన ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహించినవారు, ఉదా: దేశ/ప్రభుత్వ నాయకులు, సీనియర్ రాజకీయ వేత్తలు, ప్రభుత్వ/న్యాయ/రక్షణ రంగాలలో ఉన్నతాధికారులు, ప్రభుత్వ కార్పొరేషన్ల ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ఉన్నతాధికారులు మొ. వారు.

xiii. "నియంత్రిత సంస్థలు" (ఆర్ ఇ లు, Regulated Entities, REs) – అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు (SCBs) / ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (RRBs) / స్థానిక బ్యాంకులు (LABs) /అన్ని ప్రాథమిక (నగర) సహకార బ్యాంకులు (UCBs)/ రాష్ట్ర మరియు కేంద్రీయ సహకార బ్యాంకులు (StCBs/CCBs) మరియు సెక్షన్ 22, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949 క్రింద లైసెన్స్ జారీచేయబడి, సమిష్టిగా 'బ్యాంకులు' అని పిలువబడే సంస్థలు.జాతీయ ఆర్థిక సంస్థలు (AIFIs);అన్ని బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (NBFCs), మిసిలేనియస్ బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (MNBCs) మరియు రెసిడ్యువరీ బ్యాంకింగేతర కంపెనీలు (RNBCs);

అన్ని చెల్లింపు విధానాలు సమకూర్చే సంస్థలు (PSPs), సిస్టమ్ పార్టిసిపెంట్లు (SPs) మరియు ప్రిపైడ్ పేమెంట్ సాధనాల జారీ సంస్థలు (PPI Issuers);అందరు అధికృత వ్యక్తులు (APs) – నియంత్రణలోనున్న నగదు బదిలీ సేవా పథకాల (MTSS) ఏజంట్లు.

xiv. "షెల్ బ్యాంక్" (Shell Bank) – భౌతికంగా సంస్థ లేని దేశంలో, చట్టబద్ధంగా స్థాపించబడి ఏ నియంత్రిత ఆర్థిక వర్గానికి అనుబంధంకాని బ్యాంక్.

xv. "తంతి బదిలీ" (Wire Transfer) - ఒక వ్యక్తి తరఫున (సహజమైన మరియు న్యాయరీత్యా ఉనికిగల వ్యక్తి) మరొక వ్యక్తికిగాని బ్యాంకుకు గాని సొమ్ము పంపుటకు, ప్రత్యక్షంగాగాని, గొలుసు బదిలీల ద్వారాగానీ, బ్యాంకు జరిపే లావాదేవీ.

xvi. "స్థానిక మరియు అంతర్దేశీయ తంతి బదిలీ" (Domestic and Cross-border Wire Transfer) - లావాదేవీ ప్రారంభించిన బ్యాంక్ మరియు లబ్ధిపొందే బ్యాంక్ ఒకే దేశంలో ఉన్నట్లయితే అది స్థానిక తంతి బదిలీ; ఇవి విభిన్న దేశాలలో ఉంటే అది అంతర్దేశీయ తంతి బదిలీ.

(c) ఇచ్చట నిర్వచించని అన్ని పదాలు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టం, లేక ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ చట్టం, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్), (చట్టబద్ధ సవరింపులు, లేక తిరిగి చేసిన శాసనాలతో సహా), చట్టాలక్రింద లేక వాణిజ్య పరంగా, ఆ పదాలకు ఆపాదించిన అర్థాలు కలిగి ఉంటాయి.

## అధ్యాయం – II

## సాధారణ అంశాలు

**4.** ఆర్ ఇ ల నిర్దేశక మండలి (Board of Directors) లేక వారిచే అధికారమీయబడిన కమిటీచే, మీ వినియోగదారుని తెలుసుకోండి విధానం, ఆమోదించబడవలెను.

**5.** కె పై సి విధానం, ఈ క్రింది నాలుగు కీలక అంశాలు కలిగి ఉండవలెను:ఖాతాదారుని అంగీకరించే విధానం,నష్టభయ నిర్వహణ,ఖాతాదారుని గుర్తించే ప్రక్రియలు, మరియు లావాదేవీల పర్యవేక్షణ

**6. డిజిగ్నేటెడ్ డైరెక్టర్:** డిజిగ్నేటెడ్ డైరెక్టర్ అనగా, చాప్టర్ iv, PML చట్టం మరియు నిబంధనలు అమలు పరచుటకు ఆర్ ఇ చే, నిర్దేశించబడిన వ్యక్తి. బోర్డ్ నామినేట్ చేయవలెను.డిజిగ్నేటెడ్ డైరెక్టర్ పేరు, హోదా, మరియు చిరునామా ఎఫ్ ఐ యు - ఐ ఎన్ డి (FIU-IND) కి తెలియచేయవలెను. ఎట్టి పరిస్థితిలోనూ, ప్రిన్సిపల్ ఆఫీసరును (Principal Officer) డిజిగ్నేటెడ్ డైరెక్టర్ చేయకూడదు.

**7. ప్రిన్సిపల్ ఆఫీసర్:** విధానాల అమలు; లావాదేవీల పర్యవేక్షణ; సమాచారం పంచుకొనుట; మరియు చట్ట / నిబంధనల రీత్యా అవసరమయిన సమాచారం నివేదించుట, ప్రిన్సిపల్ ఆఫీసర్ బాధ్యత. ప్రిన్సిపల్ ఆఫీసర్ పేరు, హోదా మరియు చిరునామా, ఎఫ్ ఐ యు - ఐ ఎన్ డి (FIU-IND) కి తెలియచేయవలెను.

**8. కె వై సి విధానం అమలు:**

(a) ఆర్ ఇ లు ఈ క్రింది విధంగా కె వై సి పాలిసీ అమలు చేయవలెను:

కె వై సి అమలు విషయమై ఉన్నత యాజమాన్యం ఎవరు అని నిర్ణయించుట.

విధానాలు / ప్రక్రియలు సమర్ధవంతంగా అమలు పరచుటకై, బాధ్యతల కేటాయింపు.

విధానాలు / ప్రక్రియలు (చట్ట / నియంత్రణపరమైన అంశాలతో సహా) ఆర్ ఇ లు అమలుపరచిన తీరుపై, స్వతంత్ర అంచనా. కె వై సి / ఏ ఎమ్ ఎల్ అమలుపై, సమకాలీన/అంతర్గత ఆడిట్ (concurrent/internal Audit) విధానం.

త్రైమాసిక ఆడిట్ వివరణలు, ఆడిట్ కమిటీకి పంపుట.

(b) కె వై సి అమలుతీరుపై, నిర్ణయంతీసుకొనే బాధ్యత, ఆర్ ఇ లు ఔట్‌సోర్సింగ్ చేయరాదు.

## అధ్యాయం- III

## ఖాతాదారుగా అంగీకరించే విధానం

## (Customer Acceptance Policy)

**9.** ఆర్ ఇ లు, ఖాతాదారుని అంగీకరించే ఒక విధానం రూపొందించాలి

**10.** సామాన్యంగా ఖాతాదారుని అంగీకరించుటకు పరిగణించే అంశాలకు భంగం కలుగకుండా ఆర్ ఇ లు ఈ క్రింది విషయాలు రూఢిపరచుకోవలెను: అనామకంగా లేక మారుపేర్లతో / బేనామి పేర్లతో ఖాతా తెరవరాదు.ఖాతాదారు సహకరించనందువల్ల లేక

ఖాతాదారు సమర్పించిన పత్రాలు నమ్మదగినవిగా లేనందువల్ల, సి డి డి ప్రక్రియ అనుసరించలేని సందర్భాలలో, ఖాతా తెరవరాదు. సి డి డి ప్రక్రియ అనుసరించనిదే ఏ లావాదేవీ లేక ఖాతాకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.ఖాతా తెరిచేసమయంలో, కె వై సి అమలుకు కావలసిన తప్పనిసరి సమాచారం నిర్దేశించబడినది.ఐచ్ఛిక /అదనపు సమాచారం ఖాతాదారు స్పష్టమైన అంగీకారంతోనే, ఖాతా తెరిచిన తరువాత పొందవలెను. ఆర్ ఇ లు, సి డి డి విధానం యు సి ఐ సి దశలోనే అమలుచేయవలెను. అందువల్ల, ప్రస్తుతం కె వై సి నిబంధనలు అనుసరించిన ఖతాదారు అదే ఆర్ ఇ తో మరొక ఖాతా తెరవదలిస్తే, క్రొత్తగా సి డి డి ప్రక్రియ అవసరంలేదు. ఉమ్మడి ఖాతా తెరిచే సమయంలో, అందరు ఉమ్మడి ఖాతాదారులకు, సి డి డి విధానం పాటించవలెను.ఒక ఖాతాదారు, మరొక వ్యక్తి / సంస్థ తరఫున కార్యకలాలు జరుపుటకు అనుమతించబడితే, అందుకు కారణమైన పరిస్థితులు స్పష్టంగా తెలుపవలెను.ఖాతాదారు వివరాలు, రిజర్వ్ బ్యాంక్ ప్రకటించిన, ఆంక్షల జాబితాలోని ఏ వ్యక్తి / సంస్థతో సరిపోలవని, రూఢీపరచుకోవలెను.

**11.** ఖాతాదారు అంగీకార విధానం అమలు చేసిన కారణంగా, సామాన్య పౌరులకు, ప్రత్యేకించి ఆర్థిక బలహీన వర్గాలకు, బ్యాంకింగ్ సౌకర్యం నిరాకరించే పరిస్థితి కలుగరాదు.

## అధ్యాయం IV

## నష్టభయ నిర్వహణ

## (Risk Management)

**12.** నష్టభయ నిర్వహణకొరకు, ఆర్ ఇ లు, ఈ క్రింది అంశాలు కూడా పాటించాలి:

ఆర్ ఇ అంచనాల ప్రకారం ఖాతాదారులను, తక్కువ / మధ్య / అధిక నష్టభయ వర్గాలుగా విభజించాలి. ఈ వర్గీకరణ, ఖాతాదారుయొక్క గుర్తింపు, సామాజిక / ఆర్థిక స్తోమతు, నిర్వహిస్తున్న వ్యాపారం, ఖాతాదారు వ్యాపారం గురించిన సమాచారం మరియు ప్రదేశం, ఆధారంగా చేయవలెను. ఖాతాదారు గుర్తింపు కొరకు, సమర్పించిన పత్రాలు, ఆన్ లైన్ ద్వారా లేక జారీచేసిన అధికారులు అందించే ఇతర సేవలద్వారా, రూఢీపరచే సమర్థత కలిగి ఉండవలెను. నష్టభయ అంచనాకు సంబంధించి, వివిధ వర్గాల ఖాతాదారులనుండి సేకరించిన సమాచారం ఆటంకము కారాదు మరియు ఇది కె వై సి విధానంలో స్పష్టం చేయవలెను.

వివరణ: ఎఫ్ ఏ టి ఎఫ్ (FATF) బహిరంగ నివేదిక; భారతీయ బ్యాంకుల సమాఖ్య (Indian Banks Association, IBA) జారీచేసిన కె వై సి / ఏ ఎమ్ ఎల్ నివేదికలు / మార్గనిర్దేశకాలు; రిజర్వ్ బ్యాంక్ అన్ని కో-పరేటివ్ బ్యాంకులకు పంపిన మార్గదర్శకాలు, కూడా నష్టభయ అంచనాలకు, వినియోగించవచ్చును.

## అధ్యాయం V

## ఖాతాదారు గుర్తింపు ప్రక్రియ

## (Customer Identification Procedure, CIP)

**13.** ఆర్ ఇ లు ఈ క్రింది సందర్భాలలో, ఖాతాదారు గుర్తింపు విధానం పాటించవలెను:
ఖాతాదారుతో, ఖాతా ఆధారంగా సంబంధం ఆరంభమయే సమయంలో;
బ్యాంక్ ఖాతాదారులు కాని వ్యక్తులు అంతర్జాతీయ నగదు బదిలీ లావాదేవీలు జరిపే సమయంలో;ఖాతాదారు గుర్తింపుకై వారు సేకరించిన సమాచారం అసంపూర్ణంగా ఉన్నప్పుడు లేక దాని ప్రామాణికతపై సందేహం కలిగినప్పుడు; రూ. 50 వేలకు మించి, మూడవ పార్టీ ఉత్పత్తులు, ప్రతినిధులుగా విక్రయించుట; వారి సొంత ఉత్పత్తులు విక్రయించుట; క్రెడిట్ కార్డ్ బకాయిల చెల్లింపు; ప్రిపైడ్ ట్రావెల్ కార్డు /ఏ ఇతర ఉత్పత్తి అయినా, అమ్మకం / రీలోడ్ చేయుట; ఖాతాలేని వినియోగదారులకు (వాక్-ఇన్ వినియోగదారులకు) లావాదేవీ విలువ రూ. 50 వేలు లేక అంతకు మించినప్పుడు (ఒక్క లావాదేవీకాని లేదా కలిసి ఉన్నట్లు కనిపించే అనేక లావాదేవీలుగానీ); ఒక వినియోగదారు ఉద్దేశపూర్వకంగా, ఒకేలావాదేవీని, రూ. 50 వేల పరిమితి, మించకుండా అనేక లావాదేవీలుగా విభజిస్తున్నట్లు, ఆర్ ఇ భావించినప్పుడు.

**14.** ఖాతా తెరిచే సమయంలో, ఖాతాదారు గుర్తింపు కొరకు, ఆర్ ఇ మూడవ పార్టీ జరిపిన కస్టమర్ డ్యూ డిలిజెన్స్ పై, ఈ క్రింది పరిస్థితులో ఆధారపడవచ్చు:
ఖాతాదారుపై జరిపిన డ్యూ డిలిజెన్స్ రికార్డులు, మూడవ పార్టీనుండి, లేక సెంట్రల్ కె వై సి రికార్డ్స్ రెజిస్ట్రీ నుండి, రెండురోజుల లోగా పొందవలెను.ఖాతాదారు గుర్తింపు వివరాలు తదితర సమాచారం, కోరిన వెంటనే, జాప్యం లేకుండా, మూడవ పార్టీ సమకూరుస్తాడని, ఆర్ ఇ ధృవపరచుకోలెను. మూడవ పార్టీ, పి ఎం ఎల్ చట్టంలో తెలిపినట్లు, కస్టమర్ డ్యూ డిలిజెన్స్ అమలుకు, రికార్డులు నిర్వహించుటకు అవసరమైన నియంత్రణ, పర్యవేక్షణ,

అమలుకు తగిన వ్యవస్థ కలిగి ఉండవలెను.మూడవ పార్టీ, ప్రమాదకరమని భావించిన దేశంలో గాని, ప్రాంతంలోగానీ ఉండరాదు.కస్టమర్ డ్యూ డిలిజెన్స్ మరియు కఠినమైన డ్యూ డిలిజెన్స్ చర్యలు తీసుకోవలసిన అంతిమ బాధ్యత ఆర్ ఇ పైనే కలదు.

## అధ్యాయం VI

## కస్టమర్ డ్యూ డిలిజెన్స్ విధానము (సి డి డి)

## [Customer Due Diligence (CDD) Procedure]

### 15. గుర్తింపు సమాచారం సేకరించే విధానం

సి డి డి ప్రక్రియకు, ఖాతా ఆధారిత సంబంధంగాని, లేక ఏదేని బెనిఫిషియల్ ఓనరుగా / ఆతరైస్డ్ సిగ్నేటరీగా/ చట్టరీత్యా వ్యక్తిగా (legal entity), పవర్ ఆఫ్ అటార్నీహోదాలో వ్యవహారాలు జరుపుతున్నప్పుడుగాని, ఆర్ ఇ లు ఈ క్రింది సమాచారం కోరవలెను:

a) ఆధార్‌లో సభ్యులుగా చేరుటకు అర్హులైన వారినుండి, ఆధార్ సంఖ్య, శాశ్వత ఖాతా సంఖ్య (పి ఏ ఎన్, PAN) లేక ఆదాయపన్ను నిబంధనలు, 1962 (సవరణలతోసహా) ప్రకారం, ఫారం 60, ఆధార్ సంఖ్య లేనిచో, ఆధార్ నమోదుకు దరఖాస్తు చేసినట్లు (ఇటీవల 6 నెలల లోపల) రుజువు, పి ఏ ఎన్ లేనట్లయితే, గుర్తింపు, చిరునామా గల, ధృవీకరించిన OVD నకలు, ఇటీవలి ఫొటోగ్రాఫ్ తీసుకొనవలెను.

వివరణ: క్లైంట్ సమర్పించిన నకలును, అసలు OVD తో సరిచూసినట్లు, నకలుపై ఆర్ ఇ నమోదు చేయుట, ధృవీకరించుట అగును. జమ్ము కాశ్మీర్ రాష్ట్రం, అస్సాం, మేఘాలయలో నివసించే వ్యక్తులు, ఆధార్ కార్డ్, లేక ఆధార్‌కొరకు దరఖాస్తు చేసిన రుజువు సమర్పించని పక్షంలో, ఈ క్రిందివి పొందవలెను:గుర్తింపు, చిరునామా వివరాలుగల ధృవీకరించిన ఓ వి డి (OVD) నకలు, ఇటీవలి ఫొటోగ్రాఫ్.

b) ఆధార్ నమోదుకు అర్హత లేని లేక నివాసితులు కాని (not a resident) వ్యక్తులనుండి ఈ క్రిందివి పొందవలెను:పి ఏ ఎన్ లేక ఆదాయ పన్నునిబంధనలు, 162 (సవరణలతోసహా) నిర్వచించిన ఫారం 60, ఇటీవలి ఫొటోగ్రాఫ్ మరియు గుర్తింపు, చిరునామా వివరాలు కలిగిన, ధృవీకరించిన ఓ వి డి.

విదేశీయులు సమర్పించిన ఓ వి డి లో, చిరునామా లేనిచో, ఆ ప్రాంతాలపై అధికార పరిధిగల ప్రభుత్వ విభాగాలు, మరియు ఇండియాలోని విదేశ దౌత్య కార్యాలయం జారీ

చేసిన పత్రం, చిరునామాకు రుజువుగా అంగీకరించవచ్చు. ఈ సమగ్ర మార్గదర్శకాలు, భాగం IIIలో సూచించిన చట్టబద్ధతగల సంస్థలు ఆతరైస్డ్ సిగ్నేటరీ, పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ యొక్క పి ఏ ఎం సమర్పించని స్థితిలో, వారి ధృవీకరించిన ఓ వి డి, చిరునామా లేకపోయినా అంగీకరించవచ్చు.

వివరణ 1: ఈ మార్గదర్శకాలక్రింద 'నివాసులు కాని వారి' నుండి ఆధార్ సంఖ్య కోరరాదు.

వివరణ 2: ఆ వ్యక్తి ఆధార్ నమోదుకు అర్హుడు కాడని వాంగ్మూలము కోరవలెను.

వివరణ 3: ఖాతాదారులు వారి ఇష్టప్రకారం 5 ఓ వి డి లలో ఏదేని సమర్పించవచ్చు.

c) ఒకవేళ ఖాతాదారు సమర్పించిన ఆధార్ లేక ప్ ఏ ఎన్‌లో చిరునామా లేనట్లయితే, సెక్షన్ 3(a)(xiv) లో తెలిపినట్లు, ఓ వి డి పొందవలెను.

ఖాతాదారు సమర్పించిన ఓ వి డిలో ఈటీవలి చిరునామా లేనట్లయితే, కేవలం చిరునామాకు రుజువుగా ఈ క్రిందివి, పరిగణించవచ్చు;- ఏపేని సేవాసంస్థల, ఇటీవలి రెండు నెలలు దాటని వినియోగ బిల్లులు (utility bills) (విద్యుత్తు, టెలిఫోన్, పోస్ట్ పైడ్ మొబైల్ ఫోన్, పైప్డ్ గ్యాస్, నీటి బిల్); ఆస్తి లేక మునిసిపల్ పన్ను రశీదు;

విశ్రాంత ఉద్యోగులకు, ప్రభుత్వ శాఖలు లేక భారత ప్రభుత్వ సంస్థలు జారీచేసిన పెన్షన్ లేక కుటుంబ పెన్షన్ ఆదేశాలు, (అవి చిరునామా కలిగి ఉంటే); రాష్ట్ర / కేంద్ర ప్రభుత్వ శాఖలు, చట్టబద్ధ నియంత్రణ సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మరియు లిస్టెడ్ కంపెనీలు గృహ వసతి కేటయిస్తూ జారీచేసిన పత్రాలు; అట్టి సంస్థలతో చేసుకొన్న లీవ్ అండ్ లైసెన్స్ ఒప్పందాలు. అయితే, పై పత్రాలు సమర్పించిన ఆరు నెలలలోగా, ఖాతాదారు ఆధార్, తాజాపరచిన ఓ వి డి సమర్పించవలెను.

d) ఆధార్ నంబరు స్వీకరించే సమయంలో, ఖాతాదారు స్పష్టమైన అంగీకారంతో, ఇ-కె పై సి (బయోమెట్రిక్ లేక ఓ టి పి) ప్రమాణీకరణ లేదా 'అవును / కాదు ప్రమాణీకరణ' చేయవలెను. 'అవును/కాదు ప్రమాణీకరణ', ఖాతా ఆధార లావాదేవీలకు అవసరం లేదు. 'అవును/కాదు ప్రమాణీకరణ' చేసిన ప్రస్తుత ఖాతాదార్లకు, బయోమెట్రిక్ / ఓ టి పి ఆధారిత ఇ-కె పై సి ప్రమాణీకరణ, 'అవును / కాదు ప్రమాణీకరణ' జరిపిన ఆరు నెలలలోగా చేయవలెను. ప్రస్తుతం ఉన్న ఖాతాలకు సంబంధించి లేక ఖాతా ఆధారిత

సంబంధం నెలకొల్పేసమయంలో, బెనిఫిషియల్ ఓనర్, లీగల్ ఎంటిటీయొక్క 'అవును / కాదు ప్రమాణీకరణ' చాలును.ఖాతాదారుని చూడకుండా (non-face to face) క్రొత్త ఖాతాలు తెరిచే సమయంలో, ఓ టి పి ప్రమాణీకరణ ప్రక్రియ ఆచరిస్తే, సెక్షన్ 17 లో నిర్దేశించిన పరిమితులు అమలుపరచవలెను.ఇ-కె వై సి, బయోమెట్రిక్ ప్రమాణీకరణ, బ్యాంకు అధికారులు / బిజినెస్ కరెస్పాండెంట్లు / బిజినెస్ ఫెసిలిటేటర్లు / బయోమెట్రిక్ సమర్థతగల ATM ద్వారా చేయవచ్చును.

వివరణ 1: ఖాతాదారుయొక్క స్పష్టమైన అనుమతి కోరేసమయంలో, సెక్షన్ 5 మరియు 6, ఆధార్ (ప్రమాణీకరణ) నిబంధనలు, 2016 పాటించవలెను.

వివరణ 2: ఆర్ ఈ లు, వారి ఏ శాఖలోనైనా ప్రమాణీకరణ చేయుటకు అనుమతించవలెను.

e) ఖాతాదారు, సెక్షన్ 15 (a) లో వివరించినట్లు, ఆధార్ నమోదుకు, పి ఎ ఎన్ పొందుటకు అర్హత కలిగికూడా, ఆధార్ నంబరు / పి ఏ ఎన్ / ఫారం 60, సమర్పించకపోయినట్లయితే, ఆర్ ఇతో ఖాతా ఆధారిత సంబంధం నెలకొన్న ఆరునెలలలోగా సమర్పించవలెను. ఈ సమయంలోగా ఈ పత్రాలు సమర్పించనట్లయితే, అవి దాఖలుచేసేవరకు ఖాతా ఉపయోగించుకొనే సౌకర్యం కలుగదు.

వివరణ: రుణ ఖాతాల వంటి అసెట్ ఖాతాలు, ఉపయోగంలో లేకున్నా, కేవలం, జమలు (credits) అనుమతించబడును.

f) ఆర్ ఇ లు, ఈ నిబంధనగురించి ఖాతాదారుకు, ఖాతా తెరిచే సమయంలో వివరించవలెను.

g) ఆధార్ నమోదుకు, పి ఏ ఎన్ పొందుటకు అర్హమైన ఖాతాదారులు (ముందే ఆర్ ఇతో ఖాతా ఆధారిత సంబంధం గల జమ్ము మరియు కశ్మీర్ రాష్ట్రం, అస్సామ్, మేఘాలయ వాసులుతప్ప) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తేదీలోపుగా, ఆధార్ / పి ఏ ఎన్ /ఫారం 60 సమర్పించవలెను. లేనిచో, ఈపత్రాలు సమర్పించేవరకు ఖాతా ఉపయోగంలో ఉండదు. అయితే, ఆ తేదీలోగా ఆర్ ఇ కనీసం రెడు నోటీసులు ఈయవలెను.

h) ఖాతా తెరుచుటకు, ఆర్ ఇ, పరిచయం కోరనవసరంలేదు.

## భాగం I - వ్యక్తులకు, సి డి డి ప్రక్రియ

## (Part I - CDD Procedure in case of Individuals)

**16.** ఒక వ్యక్తితో ఖాతా ఆధారిత సంబంధం నెలకొల్పే ముందు, ఆర్ ఇ, ఈ క్రింది విధానం పాటించవలెను: సెక్షన్ 15లో సూచించిన సమాచారం: మరియు

ఆర్ ఇ, వారి కె వై సి విధానంలో నిర్దేశించిన విధంగా, వ్యాపారంగురించిన లేక ఆర్థిక స్థోమతుకు సంబంధించిన పత్రాలు సేకరించవలెను.ఖాతా తెరచుటకు, ఖాతాదారులనుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచవలెను. తదితర ఉత్పత్తులు అమ్ముటకు (cross - selling), మరి ఏ ఇతర ప్రయోజనంకొరకు, ఖాతాదారుని అనుమతి లేనిదే ఎవ్వరికీ తెలుపరాదు.

వివరణ: సి డి డి, విధానం, ఆధార్ ప్రమాణీకరణ, పి ఏ ఎన్ / ఫారం 60, సేకరించుట, అందరు ఉమ్మడిఖాతాదారులకు అమలుపరచవలెను.

**17.** ఖాతాదారు ప్రత్యక్షంగా లేకుండా (non-face to face mode), ఓ టి పి ఆధారిత ఇ-కె వై సి విధానంలో, తెరిచిన ఖాతాలు, ఈ క్రింది షరతులకు లోబడి ఉండును:

ఓ టి పి ద్వారా ప్రమాణీకరణ చేయుటకు ఖాతాదారు స్పష్టమైన సమ్మతి ఉండవలెను.

అన్ని రకాల డిపాజిట్ అకౌంట్లలో కలిపి, నిల్వ రూ. 1 లక్షకు మించరాదు. నిల్వ పరిమితికి మించితే, క్రింద (v) లో తెలిపిన సి డి డి పూర్తి కానంతవరకు, ఖాతా నిరుపయోగంగా ఉండును. అన్ని డిపాజిట్ ఖాతాలలో కలిపి, మొత్తం జమలు ఆర్థిక సంవత్సరంలో రూపాయిలు లక్షకు మించరాదు.రుణ ఖాతాల విషయంలో, నియమిత కాల రుణాలు (term loans) మాత్రమే జారీచేయవలెను. టర్మ్‌లోను మొత్తం, సంవత్సరానికి రూ. 60 వేలు దాటరాదు. ఓ టి పి ఆధారిత ఖాతాలు (డిపాజిట్లు, రుణాలు) ఒక సంవత్సరానికి మించి నిర్వహించరాదు. ఈలోగా, బయోమెట్రిక్, ఇ - కె వై సి పూర్తిచేయవలెను. డిపాజిట్ ఖాతాలకు, పైన తెలిపిన సి డి డి ప్రక్రియ ఒక సంవత్సరంలోపు పూర్తి కాకుంటే, ఖాతా వెంటనే మూసివేయవలెను. రుణ ఖాతాలలో ఆ తరువాత, డెబిట్లు అనుమతించరాదు.

ఖాతాదారు ప్రత్యక్షంగా లేకుండా, ఒ టి పి ఆధారిత ఖాతా ఒకటి మాత్రమే ఉన్నదని ఆర్ ఇ, ధృవపరచుకోవలెను. ఈ విధానంలో మరొక ఖాతా లేదని, తెరవబోననీ ఖాతాదారునుండి రూఢిపత్రము (declaration) పొందవలెను. ఇంతేగాక, CKYCR

కొరకు, కె వై సి వివరాలు అప్‌లోడ్ చేసే సమయంలో, ఖాతాదారు లేకుండా, ఓ టి పి ఆధారిత కె వై సి విధానంలో తెరవబడినవని, మరి ఏ ఇతర ఆర్ ఈ ఈసౌకర్యం క్రింద, ఖాతా తెరవరాదని తెలుపవలెను. పైనిబంధనలు పాటించకపోయినా అతిక్రమించినా, తెలుసుకొని, హెచ్చరించుటకు తగిన విధానాలు ఆర్ ఇ కలిగి ఉండవలెను.

**18.** తొలగించబడినది

**19.** తొలగించబడినది

**20.** తొలగించబడినది

**21.** తొలగించబడినది

**22.** తొలగించబడినది

**23.** ఆధార్ నంబరు, పి ఏ ఎన్ లేని వ్యక్తి ఖాతా తెరవాలనుకొంటే, బ్యాంకు, ఈ క్రింది షరతులతో 'చిన్న ఖాతా' (Small Account) తెరవవచ్చు.ఖాతాదారునుండి స్వయంగా ధృవీకరించిన ఫొటోగ్రాఫ్ పొందవలెను.నిర్దేశిత బ్యాంకు అధికారి, ఖాతాదారు సంతకం / వేలిముద్ర తనముందు చేసినట్లుగా / వేసినట్లుగా, తన సంతకంతో ధృవపరచవలెను. ఇట్టి ఖాతాలు, కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ గల శాఖలలో లేదా విదేశాలనుండి నగదు జమకాకుండా, స్వయంగా పర్యవేక్షించుటకు వీలుగల శాఖలలో మాత్రమే తెరవవలెను. ప్రతి లావాదేవీ అనుమతించేముందు, నెలవారీ / సంవత్సర పరిమితులు అధిగమించుటలేదని రూఢిపరచుకోవలెను.ఖాతా మొదట 12 నెలలవరకు, ఆ తరువాత, ఖాతాదారు ఈ సమయంలోగా ఓ వి డి లకొరకు దరఖాస్తు చేసినట్లు రుజువు చూపినట్లయితే, మరొక 12 నెలలపాటు, వినియోగంలో ఉంటాయి. సరళీకరించిన అన్ని నిబంధనలూ, 24 నెలల తరువాత సమీక్షించవలెను. ఖాతాను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండవలెను. మనీ లాండరింగ్, ఉగ్రవాద చర్యలకు సహాయం, మరితర ప్రమాదకరమైన కార్యాలకు ఖాతా వినియోగించబడుతోంది అని సందేహం కలిగినప్పుడు, ఓ వి డి లేదా ఆధార్ నంబరు ద్వారా (ఆధార్ నంబరు లేనట్లయితే, ఆధార్ నమోదుకు, ఇటీవలి ఆరు నెలలలోపు కాలంలో, దరఖాస్తు చేసినట్లు రుజువు మరియు ఓ వి డి ద్వారా) ఖాతాదారును గుర్తించవలెను. ఖాతాదారు ఆధార్ నమోదుకు అర్హుడు కానియెడల, ఓ వి డి ద్వారా గుర్తించవలెను. ఓ వి డి, ఆధార్ నంబరు (ఆధార్ నంబరు లేనట్లయితే, ఆధార్

నమోదుకు, ఇటీవలి ఆరు నెలలలోపు కాలంలో, దరఖాస్తు చేసినట్లు రుజువు మరియు ఓ వి డి ద్వారా) ఖాతాదారుని ఖచ్చితంగా గుర్తించేవరకు, ఏ విదేశీ నిధులు ఖాతాకు జమ చేయరాదు. ఖాతాదారు, ఆధార్ నంబర్ నమోదుకు అర్హుడు కాకపోతే, ఓ వి డి ద్వారా గుర్తింపు నిరూపించవలెను.

**24. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలలో (ఎస్ బి ఎఫ్ సిలు, NBFCs) ఖాతాతెరుచుటకు సరళీకరించిన విధానము:**

ఖాతా తెరవాలనుకొన్న వ్యక్తి, సెక్షన్ 15 క్రింద గుర్తింపు సమాచారాన్ని సమర్పించలేని సందర్భంలో, ఎన్ బి ఎఫ్ సిలు, వారి విచక్షణతో, ఈక్రింది షరతులకు లోబడి, ఖాతా తెరవవచ్చు:

ఖాతదారునుండి స్వీయ ధృవీకరణ చేసిన ఫోటో తీసుకొనవలెను.

నిర్దేశిత బ్యాంక్ అధికారి, ఖాతాదారు సంతకం / వేలి ముద్ర, తన ముందు చేసినట్లుగా / వేసినట్లుగా, తన సంతకంతో ధృవపరచవలెను. ఖాతా, ఆరంభంలో 12 నెలలుమాత్రమే ఉపయోగంలో ఉండును. ఈ సమయం లోగా ఖాతాదారు, సెక్షన్ 15 క్రింద అవసరమయిన గుర్తింపు పత్రాలు సమర్పించవలెను.ప్రస్తుతం పరిచయ పత్రం ఆధారంగా తెరిచిన అన్ని ఖాతాలకు, సెక్షన్ 15 ప్రక్రియ, 6 నెలల్లోగా పూర్తిచేయవలెను.ఖాతాదారు, అన్ని ఖాతాలలో నిల్వ కలిపి, ఏసమయంలోనూ రూ. 50 వేలు మించరాదు. ఖాతాదారు, అన్ని ఖాతాలలో కలిపి, సంవత్సరానికి జమ, రూ. 1 లక్షకు మించరాదు. పై నిర్దేశాలు (e) (f) అతిక్రమించినచో, కె వై సి ప్రక్రియ పూర్తిగా పాటించనిదే, లావాదేవీలు అనుమతించబడవని, ఖాతాదారుకు తెలియచేయవలెను. ఖాతాలలో నిల్వ రూ. 40 వేలకు చేరినప్పుడు, లేక సంవత్సరంలో మొత్తం జమ రూ. 80 వేలకు చేరినప్పుడు, కె వై సి పత్రాలు సమర్పించవలెననీ, లేనిచో అన్ని ఖాతాలలో నిల్వ, నిర్దేశాలు (e) (f) లలో తెలిపిన మొత్తం చేరగానే, లావాదేవీలు నిలిపివేయబడతాయని ఖాతాదారుకు తెలపవలెను.

**25.** తొలగించబడినది.

**26.** ఒక ఆర్ ఇ శాఖ / కార్యాలయం, కె వై సి ధృవీకరణ చేసిన తరువాత, ఖాతా ఆర్ ఇ మరొక శాఖకు / కార్యాలయానికి మార్చినప్పటికీ, అది చెల్లుబాటవుతుంది. (పూర్తి కె వై సి ధృవీకరణ అయిఉండి, ఇంకా నవీకరణకు సమయం రాని సందర్భంలో మాత్రమే)

**భాగం II**

**స్వంత వాపార సంస్థలకు సి డి డి చర్యలు**

**(CDD Measures for Sole Proprietary Firms)**

**27.** స్వంత వ్యాపార సంస్థలకు సెక్షన్ 15 క్రింద ఆ వ్యక్తి (యజమాని) గుర్తింపు సమాచారం కోరవలెను.

**28.** అదనంగా, వ్యాపారంగురించి ఈక్రింద ఏ రెండు పత్రాలయినా పొందవలెను.
రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్;మునిసిపల్ అధికారులు, షాప్స్ మరియు ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంక్రింద జారీ చేసిన సర్టిఫికేట్ /లైసెన్స్; అమ్మకం పన్ను / ఆదాయ పన్ను రిటర్నులు; సి ఎస్ టి / వి ఏ ట్ / జి ఎస్ టి (CST / VAT /GST) సర్టిఫికేట్ (తాత్కాలిక లేక నిశ్చితమైన) సేల్స్ టాక్స్ / సర్వీస్ టాక్స్ / ప్రొఫెషనల్ టాక్స్ అధికారులు జారీచేసిన సర్టిఫికేట్ / రిజిస్ట్రేషన్ పత్రం; యాజమాన్య సంస్థకు డి జి ఎఫ్ టి (DGFT) జారీచేసిన ఐ ఇ సి (Importer Exporter Code);చట్ట ప్రకారం స్థాపించబడిన వృత్తి సంస్థలు, యాజమాన్య సంస్థల పేరిట జారీచేసిన ప్రాక్టీసు లైసెన్స్ /సర్టిఫికేట్. యాజమాన్య సంస్థ ఆదాయాన్ని వెల్లడిస్తూ, ఆదాయ పన్ను అధికారులచే ఎకనాలెడ్జ్ / ప్రమాణీకరణ చేయబడిన, పూర్తి ఆదాయ పన్ను రిటర్న్ (ఎకనాలెడ్జ్‌మెంట్ కాదు) విద్యుత్తు, నీటి సరఫరా, మరియు లాండ్‌లైన్ టెలిఫోన్ వంటి సేవా వినియోగ బిల్స్.

**29.** పై వాటిలో రెండు పత్రాలు సమర్పించడం సాధ్యంకాదు అని ఆర్ ఇ భావిస్తే, వారి విచక్షణ అనుసరించి, వ్యాపారానికి సంబంధించిన ఏదేని ఒక రుజువు అంగీకరించవచ్చు. అయితే, అర్ ఇ వ్యాపార స్థలం దర్శించి, ఆసంస్థ ఉనికి, వారి వ్యాపారం గురించి మరింత సమాచారం / స్పష్టత పొంది, యాజమాన్య సంస్థ అదే చిరునామానుండి వ్యాపారం చేస్తున్నదని ధృవీకరించుకోవలెను.

## భాగం III

## చట్టబద్ధతగల సంస్థలు

## (CDD Measures for Legal Entities)

**30.** కంపెనీ ఖాతా తెరుచుటకు ఈ క్రింది పత్రాల ధృవీకరించిన నకళ్ళు పొందవలెను: సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్. మానేజర్లకు, అధికారులకు, సిబ్బందికి వారితరఫున లావాదేవీలు జరుపుటకు అనుమతిస్తూ చేసిన తీర్మానము, పవర్ ఆఫ్  అటార్నీ. లావాదేవీలు జరుపుటకు పవర్ ఆఫ్ అటార్నీ గల మానేజర్లు, అధికారులు, సిబ్బందియొక్క, గుర్తింపు సమాచారం (సెక్షన్ 15 లో తెలిపిన విధంగా).

**31.** భాగస్వామి సంస్థ, ఖాతా తెరచుటకు ఈ క్రింది పత్రాల ధృవీకరించిన నకళ్ళు పొందవలెను:రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పార్ట్‌నర్‌షిప్ డీడ్.

వారితరఫున లావాదేవీలు జరుపుటకు, పవర్ ఆఫ్ అటార్నీగల వ్యక్తి గుర్తింపు సమాచారం (సెక్షన్ 15 క్రింద సూచించిన విధంగా).

**32.** ధర్మనిధియొక్క ఖాతా తెరుచుటకు, ఈక్రింద తెలిపిన పత్రాల ధృవీకరించిన నకళ్ళు పొందవలెను:రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ట్రస్ట్ డీడ్.

వారి తరఫున లావాదేవీలు జరుపుటకు పవర్ ఆఫ్ అటార్నీ గల వ్యక్తి గుర్తింపు సమాచారం (సెక్షన్ 15 క్రింద సూచించిన విధంగా).

**33.** 'నమోదుకాని' సంస్థ లేక 'వ్యక్తుల సమూహం' (body of individuals) యొక్క ఖాతా తెరుచుటకు, ఈ క్రింది పత్రాల ధృవీకరించిన నకళ్ళు పొందవలెను:ఆ సంస్థ లేక వ్యక్తుల సమూహంయొక్క  నిర్వహణ మండలి నుండి తీర్మానము.వారి తరఫున లావాదేవీలు జరుపుటకు పవర్ ఆఫ్ అటార్నీ.పవర్ ఆఫ్ అటార్నీ గల వ్యక్తి గుర్తింపు వివరాలు (సెక్షన్ 15 క్రింద సూచించిన విధంగా).ఆ సంస్థ, వ్యక్తుల సమూహానికి చట్టబద్ధ ఉనికి కలదని నిర్ధారించుటకు, ఆర్ ఇ కి కావలసిన సమాచారం.వివరణ: 'వ్యక్తుల సమూహం' అన్న పదంలో, సొసైటీలు కూడా ఉంటాయి.

**33A.** ఖాతాదారు చట్టబద్ధతగల సంస్థల లేదా ఇతర వ్యక్తుల (ప్రభుత్వంలేక ప్రభుత్వ విభాగాలు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, గ్రామ పంచాయతీల వంటి స్థానిక సంస్థలు) ఖాతాలు తెరుచుటకు, ఈ క్రింది పత్రాల ధృవీకరించిన నకళ్ళు పొందవలెను.
వారి తరఫున లావాదేవీలు జరుపుటకు అనుమతించిన వ్యక్తి పేరు సూచించే పత్రం;
అటార్నీ గల వ్యక్తి గుర్తింపుకు, చిరునామా రుజువుకు, ఆధార్ / పి ఏ ఎన్ /ఓ వి డి మరియుఆ సంస్థకు చట్టబద్ధత గలదని నిర్ధారించుటకు, ఆర్ ఇ కి కావలసిన ఇతర పత్రాలు.

## భాగం IV - లబ్ధికి హక్కుదారును గుర్తించుట

## (Identification of Beneficial Owner)

**34.** సహజమైన వ్యక్తి కాకుండా, న్యాయరీత్యా వ్యక్తిగా పరిగణింపబడేవారి (legal person) ఖాతా తెరుచుటకు, లబ్ధికి హక్కుదారును (బెనిఫిషియల్ ఓనర్, Beneficial Owner) గుర్తించి, దానిని ధృవీకరించుటకు నిబంధన 9 (3) లో తెలిపిన ప్రక్రియ పాటించవలెను. ఈ క్రింది అంశాలు దృష్టిలో ఉంచుకోవలెను:

(a) ఖాతాదారు లేక నియంత్రణాధికారం (Controlling Interest) కలిగిన వ్యక్తి స్టాక్ ఎక్స్చేంజ్‌లో లిస్ట్ చేయబడిన కంపెనీ లేక దాని అనుబంధ సంస్థ అయితే, అట్టి కంపెనీ షేరు హోల్డర్ల, బెనిఫిషియల్ ఓనర్ల గుర్తింపు / ధృవీకరణ చేయనవసరంలేదు.

(b) ట్రస్ట్ నామినీ, ఫిడ్యూషియరీ ఖాతాల విషయంలో, ఖాతాదారు, మరొకరి వ్యక్తి తరఫున / మధ్యవర్తి తరఫున ట్రస్ట్ నామినీగా వ్యవహరిస్తున్నాడా, నిర్ణయించవలెను. అయినట్లయితే, మధ్యవర్తుల / ఆ వ్యక్తుల గుర్తింపుకై తగిన రుజువు, ట్రస్ట్ గురించిన మరియు ఇతర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు సేకరించవలెను.

## భాగం V – 'నిరంతర జాగరూకత '

## (Ongoing Due Diligence)

**35.** ఆర్ ఇ లు, ఖాతాదారుల లావాదేవీలు, వారి వ్యాపారం, వారితోగల నష్టభయం, నిధులకు మూలం మొదలయిన అంశాలకు తగినట్లుగా ఉన్నాయని, నిరంతరం రూఢిపరచుకోవలెను.

**36.** సాధారణంగా పర్యవేక్షణ అవసరమైన అంశాలతోబాటు, ఈ క్రింది లావాదేవీలు, ప్రత్యేకంగా పర్యవేక్షించవలెను:పెద్ద మొత్తాలలో క్లిష్టమైన లావాదేవీలు; ఖాతాదారు సామాన్యంగా చేసే లావాదేవీలకు భిన్నంగా, అసాధారణ రీతిలో, ఏ కారణము, ప్రయోజనం లేకుండా, జరిపే లావాదేవీలు;ఖాతాలకు నిర్దేశించిన పరిమితులు దాటిన లావాదేవీలు;ఖాతాలో నిల్వకు పొంతనలేని అధిక టర్నోవర్; మూడవ పార్టీ చెక్కులు, డ్రాఫ్టులు, మొ.వి జమచేయుట, ఆ వెనువెంటనే పెద్ద మొత్తాల ఉపసంహరణ.

**37.** ఖాతాదారు నష్టభయానికి తగినట్లు పర్యవేక్షణ ఉండవలెను.వివరణ: అధిక నష్టభయం గల ఖాతాలు, మరింత తీవ్రంగా పర్యవేక్షించవలెను. ఖాతాల నష్ట భయాన్ని, నిర్ణీత కాలాలలో సమీక్షించుటకు (కనీసం ఆరునెలలకు ఒకసారి), అవసరమయితే మరిన్ని జాగ్రత్తలు అమలుపరచుటకు, తగిన వ్యవస్థ కల్పించవలెను.మార్కెటింగ్, ప్రత్యేకించి మల్టి లెవెల్ మార్కెటింగ్ సంస్థల, లావాదేవీలు అతి శ్రద్ధగా పర్యవేక్షించవలెను.

వివరణ: చెక్ బుక్కులు అధిక సంఖ్యలో కంపెనీ కోరినప్పుడు; దేశం నలు మూలలనుండి పెద్ద సంఖ్యలో చిన్న మొత్తాలు నగదుగా జమ అవుతున్నప్పుడు; ఒకే మొత్తం, తేదీతో అనేక చెక్కులు జారీ అయినప్పుడు, రిజర్వ్ బ్యాంకుకు, FIU-IND వంటి ఇతర నియంత్రణాధికారులకు తక్షణమే తెలుపవలెను.

**38. నియమిత కాలిక నవీకరణ (Periodic updation)**

అధిక నష్టభయంగల ఖాతాలు, ప్రతి రెండేళ్ళకు; మధ్యమ నష్టభయంగల ఖాతాలు, ప్రతి ఎనిమిది ఏళ్ళకు; స్వల్ప నష్టభయంగల ఖాతాలు, ప్రతి పదేళ్ళకు ఒకసారి, ఈ క్రింద తెలిపిన విధానం ప్రకారం, నవీకరించవలెను:

(a) ఆర్ ఇ లు ఈ క్రింది చర్యలు చేపట్టవలెను:

ఖాతాదారు స్పష్టమైన అంగీకారంతో, పి ఏ ఎన్ జారీచేసిన అధికారులద్వారా ధృవీకరణ మరియు తమవద్దగల ఆధార్ సంఖ్య ప్రమాణీకరణ; ఆధార్‌లో ప్రస్తుత చిరునామా లేనట్లయితే, ప్రస్తుత చిరునామా గల ఓ వి డి, తీసుకొనవలెను. స్వల్ప నష్టభయ వర్గంలో గల ఖాతాదారులు మినహా, ఇతరుల విషయంలో, నవీకరణ సమయంలో, గుర్తింపు, చిరునామా గల ధృవీకరించిన ఓ వి డి ప్రతి పొందవలెను. స్వల్ప నష్టభయ వర్గంలోగల

ఖాతాదారులకు, వారి గుర్తింపు, చిరునామాలో మార్పులు లేకుంటే, ఆ విషయమై స్వీయ ధృవీకరణ పొందవలెను. చట్టబద్ధతగల వ్యక్తుల సందర్భంలో, ఆర్ ఇ, ఖాతా తెరిచే సమయంలో సమర్పించిన పత్రాలు సమీక్షించి, క్రొత్తగా ధృవీకరించిన పత్రాలు పొందవలెను.

(b) ఓ వి డి సమర్పించే సమయంలో లేక ఆధార్ ప్రమాణీకరణకు అంగీకరించే సమయంలో, ఖాతాదారు ప్రత్యక్షంగా ఉండాలని ఆర్ ఇ బలవంత పెట్టరాదు (వారి వాస్తవ ఉనికి గుర్తించవలసిన అగత్యము కలిగితే తప్ప). సాధారణంగా, ఓ వి డి / అంగీకారం, ఖాతాదారు మైల్ /పోస్ట్ ద్వారా పంపినవి అనుమతించవచ్చు.

(c) కె వై సి అప్‌డేషన్ చేసినట్లు, ఆర్ ఇ ఎకనాలెడ్జ్‌మెంట్ ఈయవలెను.

(d) పైన తెలిపిన కాల పరిమితులు, ఖాతా తెరిచిన రోజునుండి / చివర జరిపిన కె వై సి ధృవీకరణ తేదీ నుండి, వర్తించును.

**39. తొలగించబడినది**

## భాగం VI – కఠినతరమైన / సరళీకరించిన డ్యూ డిలిజెన్స్ విధానం (Enhanced and Simplified Due Diligence Procedure)

**A. కఠినతరమైన డ్యూ డిలిజెన్స్ (Enhanced Due Diligence)**

**40. ప్రత్యక్షంగా లేని వ్యక్తుల ఖాతాలు (Acounts of Non-face to face Customers):**

మెరుగైన డ్యూ డిలిజెన్స్ కొరకు, ఆర్ ఇ లు, ఖాతాలో మొదటి చెల్లింపు, ఖాతాదారుకు మరొక ఆర్ ఇ వద్ద కె వై సి అనుగుణంగా తెరిచిన ఖాతా ద్వారా జరుగునట్లు నిశ్చయపరచుకోవలెను.

**41. పొలిటికల్లీ ఎక్స్పోస్డ్ పెర్సన్స్ (పి ఇ పి, PEP) ఖాతాలు**:

A. ఈ క్రింది సందర్భాలలో ఆర్ ఇ, ఖాతా తెరువవచ్చు:

ఆవ్యక్తి నిధులకు ఆధారం, కుటుంబ సభ్యుల / దగ్గర బంధువుల ఖాతాల గురించి సమాచారం సేకరించిన తరువాత.ఖాతా తెరిచే ముందు ఆ వ్యక్తి గుర్తింపు, నిర్ధారించుకొనవలెను.ఆర్ ఇ యొక్క ఖాతాదారుల అంగీకార విధానం ప్రకారం, ఉన్నత స్థాయిలో ఖాతా తెరుచుటకు నిర్ణయించిన తరువాత.అటువంటి ఖాతాలపై, నిరంతరం, తీవ్ర

పర్యవేక్షణ ఉండవలెను. ప్రస్తుతం ఉన్న ఖాతాదారు, లబ్ధికి హక్కుదారు పి ఇ పిగా మారినట్లయితే, వ్యాపార సంబంధం కొనసాగించుటకు, ఉన్నత యాజమాన్యం అనుమతి కావలెను.పి ఇ పి లకు, సి డి డి చర్యలు (నిరంతర పర్యవేక్షణతో సహా) వర్తించును.

B. ఈ ఆదేశాలు, పి ఇ పి, లబ్ధికి హక్కుదారు అయిన సందర్భాలలోకూడా వర్తించును.

**42. వృత్తి నిపుణులు మధ్యవర్తులుగా వారి క్లైంట్లకొరకు తెరిచిన ఖాతాలు (Client Accounts opened by Professional Intermediaries):** ఖాతా తెరిచే సమయంలో, ఆర్ ఇ, ఈ క్రింది అంశాలు, రూఢిచేసుకోవలెను:మధ్యవర్తులు ఒకే క్లైంట్ పేరుతో ఖాతా తెరిచినప్పుడు, క్లైంటును గుర్తించవలెను.మ్యూచువల్ ఫండ్లు / పెన్షన్ ఫండ్లు ఇతర విధములైన ఫండ్ల తరఫున, వృత్తి నిపుణులు నిర్వహించే ఖాతాలు సమూహంగా తెరిచే ఐచ్చికం (option) కలదు. క్లైంట్ వివరాలు ఆర్ ఇ నుండి, గోప్యంగా ఉంచవలెనని నిబంధన కలిగిఉన్న, ఎటువంటి మధ్యవర్తి నిపుణుల ఖాతాలు తెరుచుటకు అంగీకరించరాదు. ఆర్ ఇ వద్ద నిధులు మేళవించకుండా, ఉప ఖాతాలు కలిగినప్పుడు, ఆర్ ఇ అందరు  బెనిఫిషియల్ ఓనర్స్‌ను గుర్తించవలెను. లేక అట్టి నిధులు ఆర్ ఇ వద్ద కలిపివేసినప్పుడు, బెనిఫిషియల్ ఓనర్లను కనుగొనవలెను.ఆర్ ఇ లు వారి విచక్షణానుసారం, మరొక మధ్యవర్తిచేసిన సి డి డి పై ఆధారపడవచ్చును. అయితే, ఆసంస్థ నియంత్రణకు, పర్యవేక్షణకు  లోబడి ఉండి, కె వై సి ప్రక్రియ చేపట్టుటకు తగిన వ్యవస్థ కలిగి ఉండవలెను.  ఖాతాదారు గురించి తెలుసుకోవలసిన అంతిమ బాధ్యత ఆర్ ఇ పైనే ఉండును.

**B. సరళీకరించిన 'డ్యూ డిలిజెన్స్' (Simplified Due Diligence)**

**43. స్వయంసేవక సంఘాలకు సరళీకరించిన 'డ్యూ డిలిజెన్స్'**

**(Simplified Norms for Self-help Groups, SHGs)**

స్వయంసేవక సంఘాల ఖాతాలు తెరిచినప్పుడు, అందరు సభ్యులకు  ఎం డి, సెక్షన్ 15లో తెలిపిన  సి డి డి చర్యలు అవసరము లేదు. కార్యవర్గ సభ్యులకు సి డి డి జరిపిన చాలు.

స్వయంసేవక సంఘాల క్రెడిట్ జోడింపు సమయంలో, కార్యవర్గ సభ్యులకు వేరుగా, సెక్షన్ 15 లో వివరించిన సి డి డి విధానం అనుసరించవలసిన ఆవశ్యకత లేదు.

**44. విదేశీ విద్యార్థుల ఖాతాలు తెరుచుటకు బ్యాంకులు పాటించవలసిన విధానం:**

(a) బ్యాంకులు వారి విచక్షణతో, విదేశీ విద్యార్థులకు, నాన్ రెసిడెంట్ ఆర్డినరీ అకౌంట్ (NRO) తెరవవచ్చు. వారి పాస్‌పోర్ట్‌లోగల (వీసా/ ఇమిగ్రేషన్ ఆమోదాలతో సహా) వారి దేశంలోని చిరునామా ఆధారంగా, ఒక ఫొటోగ్రాఫ్, మనదేశంలోని విద్యాసంస్థ నుండి ప్రవేశపత్రం స్వీకరించి, ఖాతా ప్రారంభించవచ్చును. ఖాతా తెరిచిన 30 రోజులలోగా స్థానిక చిరునామా వివరాలు సేకరించి, రూఢిపరచుకోవలెను. ఈ 30 రోజులలోగా, ఖాతాలో విదేశీ నిధుల జమ యు ఎస్ $ 1000 లేక అంతకు సమమైన మొత్తం వరకే, అనుమతించబడుతుందని, వాటి మొత్తం రూ. 50000 మించరాదని షరతు విధించవలెను.

(b) ఖాతా, సామాన్య నాన్ రెసిడెంట్ అకౌంట్ (ఎన్ ఆర్ ఓ, NRO) వలెనే పరిగణించవలెను. ఎన్ ఆర్ ఓ అకౌంట్లపై, రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలు, మరియు ఎఫ్ ఇ ఎమ్ ఏ, 1999 (FEMA, 1999) నిబంధనలను అనుసరించి, నిర్వహించవలెను.

(c) పాకిస్తానీ విద్యార్థులు, ఖాతా తెరుచుటకు, రిజర్వ్ బ్యాంక్ అనుమతి పొందవలెను.

**45. విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లకు (ఎఫ్ పి ఐ) సరళీకరించిన కె వై సి నిబంధనలు (Simplified KYC norms for Foreign Portfolio Investors, FPI)**

ఎస్ ఇ బి ఐ **(SEBI)** మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హమైన ఎఫ్ పి ఐల ఖాతాలు అనుబంధం II లో పేర్కొన్న పత్రాలు స్వీకరించి, ఆదాయపన్ను (FATCA/CRS) నిబంధనలకు లోబడి తెరవ వచ్చు. అయితే, బ్యాంకులు, ఎఫ్ పి ఐ నుండి లేక వారి తరఫున వ్యవహరించే గ్లోబల్ కస్టోడియన్ నుండి, అవసరమయినప్పుడు, అనుబంధం II లో మినహాయించబడిన పత్రాలుకూడా సమర్పిస్తామని, హామీ పత్రం పొందవలెను.

## అధ్యాయం VII

## రికార్డుల నిర్వహణ

## (Record Management)

**46.** పి ఎమ్ ఎల్ చట్టం మరియు నిబంధనలు, అనుసరించి, రికార్డుల నిర్వహణ, రక్షణ, ఖాతా వివరాలు వెల్లడించుట మొదలైన అంశాలకు సంబంధించి, ఆర్ ఇ లు ఈ క్రింది చర్యలు తీసుకోవలెను:

(a) ఆర్ ఇ కి ఖాతాదారుకు (జాతీయ/ అంతర్జాతీయ ఖాతాదారులు) మధ్య లావాదేవీల రికార్డు, లావాదేవీ జరిగిన తేదీనుండి ఐదు సంవత్సరములవరకు భద్రపరచవలెను.

(b) ఖాతా తెరిచే సమయంలో మరియు ఖాతా కొనసాగుతున్న సమయంలో సమర్పించిన గుర్తింపు, చిరునామా రికార్డులు, ఖాతా ముగిసిన ఐదు సంవత్సరముల వరకు పదిలపరచవలెను.

(c) అర్హతగల అధికారులు కోరినప్పుడు, గుర్తింపు మరియు, లావాదేవీల రికార్డులు, సమకూర్చవలెను.

(d) మనీ లాండరింగ్ నిరోధక (రికార్డుల నిర్వహణ) నిబంధనలు, 2005 (పి ఎం ఎల్, రూల్స్, 2005) (Prevention of Money Laundering (Maintenance of Records) Rules, 2005, PML Rules, 2005) నిబంధన 3 లో నిర్దేశించిన లావాదేవీలు నమోదుచేయుటకు, తగిన విధానం ఏర్పాటు చేయవలెను.

(e) పి ఎంఎల్, నిబంధన 3 క్రింద పేర్కొన్న లావాదేవీల సమాచారం, ప్రతి లావాదేవీ తిరిగి నిర్మించుటకు తోడ్పడే, పూర్తి సమాచారం, ఈ క్రిందివాటితో సహా, జాగ్రత్త చేయవలెను. లావాదేవీయొక్క స్వభావము;లావాదేవీ విలువ, కరెన్సీ;లావాదేవీ జరిగిన తేదీ; మరియు లావాదేవీ ఎవరి మధ్య జరిగినది.

(f) ఖాతా సమాచారం, అవసరమయినప్పుడు, లేదా అర్హతగల అధికారులు కోరినప్పుడు, సులువుగా లభ్యమయే విధంగా భద్రపరచవలెను.

(g) ఖాతాదారుయొక్క వ్యక్తిగత గుర్తింపు, చిరునామా, పైన పేర్కొన్న నిబంధన 3 లో తెలిపిన లావాదేవీల వివరాలు, హార్డ్ కాపీలోగాని లేదా సాఫ్ట్ కాపీలోగాని పదిలపరచవలెను.

## అధ్యాయం VIII

## ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ – ఇండియాకు, నివేదించవలసిన అంశాలు

## (Reporting Requirements to Financial Intelligence Unit – India)

**47.** ఆర్ ఇలు, పి ఎం ఎల్ రూల్ 3 లో సూచించిన సమాచారం, అందులోని రూల్ 7 అనుసారంగా, డైరెక్టర్, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ - ఇండియాకు, FIU-IND), సమర్పించవలెను.

వివరణ: సెప్టెంబర్ 22, 2015 తేదీన ప్రకటించిన మూడవ అమెండ్‌మెంట్ రూల్స్ క్రింద, రూల్ 7, సబ్-రూల్స్ 3 మరియు 4 ప్రకారం, FIU-IND, డైరెక్టరుకు ఈ తెలిపిన అధికారములు గలవు - రూల్ 3, సబ్-రూల్ (1) క్రింద పేర్కొన్న లావాదేవీలు కనుగొనుటకు, ఆర్ ఇ లకు మార్గదర్శకాలు జారీ చేయుట; సమాచారం సమర్పించు విధానంగురించిన ఆదేశాలు; సమాచారం తెలుపుటకు విధి విధానాలపై ఆదేశాలు.

**48.** ఎఫ్ ఐ యు-ఐ ఎన్ డి ప్రకటించిన నివేదికల నమూనాలు, సమగ్ర మార్గదర్శకాలు; రిపోర్టింగ్ సంస్థలు, నివేదికలు తయారుచేయుటకు తోడ్పడుటకు రూపొందించిన 'రిపోర్ట్ జెనరేషన్ యుటిలిటి' మరియు 'రిపోర్ట్ వేలిడేషన్ యుటిలిటీ', గమనించవలెను. ఎలక్ట్రానిక్ క్యాష్ ట్రాన్స్ఫర్ రిపోర్ట్స్ (CTR) సస్పిషస్ ట్రాన్సాక్షన్ రిపోర్ట్స్ (STR) (దిద్దుబాట్లు చేయగల), FIU-IND, వారి వెబ్‌సైటులో ఉంచబడినవి. లావాదేవీలు జరిగే సమయంలో, CTR /STR పొందుటకు తగిన సాంకేతికత ఇంకను నెలకొల్పని, ఆర్ ఇ లు, వీటిని వినియోగించుకోచ్చును. ఆర్ ఇల ప్రిన్సిపల్ ఆఫీసర్లు, కంప్యూటరీకరించని వారి శాఖలనుండి, లావాదేవీల వివరాలు సేకరించి, FIU-IND, వారి వెబ్‌సైట్‌లో http://fiuindia.gov.in కల్పించిన CTR/STR సదుపాయంద్వారా, ఈ వివరాలను, ఎలక్ట్రానిక్ ఫైల్ ద్వారా, సమర్పించవలెను.

**49.** డైరెక్టర్ FIU-IND కి లావాదేవీ నివేదించుటలో ప్రతి ఒక రోజు జాప్యం, లేక తప్పుగా నివేదించిన లావాదేవీ సరిచేయుటలో, నిబంధనలలో తెలిపిన సమయ పరిమితి మీరుట, వేరు వేరు ఉల్లంఘునలుగా పరిగణింపబడతాయి. STR ఫైలు చేసిన ఖాతాల నిర్వహణపై, ఆర్ ఇ ఎట్టి నిర్బంధములు విధించరాదు. STR నివేదించిన విషయం, ఆర్ ఇ, అతి రహస్యముగా ఉంచవలెను. ఖాతాదారుకు, ఈ విషయం ఎట్టిపరిస్థితిలోను, తెలియనీయరాదు.

**50.** అనుమానాస్పదమైన లావాదేవీలు గుర్తించి, సమర్థవంతంగా నివేదించుటకు; నష్టభయ వర్గీకరణతో పొసగని లావాదేవీలపై హెచ్చరికలు జారీచేయుటకు; నవీకరించిన ఖాతాదారుల వివరాలు లభ్యమగుటకు, పటిష్ఠమైన సాఫ్ట్‌వేర్ వినియోగించవలెను.

## అధ్యాయం IX

## అంతర్జాతీయ ఒప్పందాల క్రింద ఆవశ్యకతలు/బాధ్యతలు – ఆంతర్జాతీయ సంస్థలనుండి సందేశాలు

## (Requirements/obligations under International Agreements- Communications from International Agencies)

**51.** చట్ట విరుద్ధ కార్యకలాపాల (నిరోధం) చట్టం, 1967 (Unlawful Activities (Prevention) Act, 1967), సెక్షన్ 51 A అనుసారంగా, యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటి కౌన్సిల్ (UNSC) ఆమోదించి, నియమిత కాలానుసారం ప్రకటించే జాబితాలోని, ఉగ్రవాదులతో సంబంధాలు గల వ్యక్తుల/సంస్థల పేరుతో ఖాతాలు తెరవకుండా శ్రద్ధ వహించవలెను. ఈ రెండు జాబితాల వివరాలు ఈక్రింద ఇవ్వబడ్డాయి:

(a) **ఆల్ కైదా తో సంబంధం కలిగిన వ్యక్తుల/ సంస్థలు పేర్లుగల, ఐ ఎస్ ఐ ఎల్ (డా' ఎష్) & అల్ కైదా సేంక్షన్స్ లిస్ట్**, నవీకరించిన ఐ ఎస్ ఐ ఎల్ & అల్ కైదా సేంక్షన్స్ జాబితా ఈక్రింది వెబ్‌సైట్‌లో లభించును:

https://sanctions.un.org/fop/fop?xml=htdocs/resources/xml/en/consolidated.xml&xslt=htdocs/resources/xsl/en/al-qaida-r.xsl

(b) **తాలిబాన్‌తో సంబంధం కలిగిన వ్యక్తుల పేర్లు (కన్సాలిడేటెడ్ లిస్ట్ సెక్షన్ A), సంస్థల పేర్లు (కన్సాలిడేటెడ్ లిస్ట్, సెక్షన్ B), కలిగిన 1998, సాంక్షన్ లిస్ట్**, ఈ క్రింద వెబ్‌సైట్ లోలభించును:

https://sanctions.un.org/fop/fop?xml=htdocs/resources/xml/en/consolidated.xml&xslt=htdocs/resources/xsl/en/taliban-r.xsl

**52.** ఈ పై జాబితాలలోని వ్యక్తులు / సంస్థలు పోలిన వారి వివరాలు, FIU-IND కి తెలపవలెను. ఇంతేగాక, UAPA నోటిఫికేషన్, ఆగస్ట్, 27, 2009 ప్రకారం, గృహ మంత్రిత్వ శాఖకు (Ministry of Home Affairs) కూడా తెలపవలెను.

**53.** అదనంగా, రిజర్వ్ బ్యాంక్, ఇతర అధికార పరిధులు / సంస్థల గురించి ఎప్పటికప్పుడు ప్రకటించే, UNSCR లు గమనించవలెను.

**54. అక్రమ లావాదేవీల (నిరోధన) చట్టం, 1967, సెక్షన్ 51 A క్రింద ఆస్తుల స్తంభన (Freezing of Assets under Section 51 A of Unlawful Activities (Prevention) Act, 1967):** UAPA ఆదేశం ఆగస్ట్ 27, 2009 ద్వారా, (ఈ సమగ్ర మార్గదర్శకాలకు, అనుబంధం I) ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను ఖచ్చితముగా అమలుపరచవలెను.

**55. ఎఫ్ ఏ టి ఎఫ్ (FATF) సిఫారసులను అమలుపరచని లేదా అసంపూర్ణంగా అమలుపరిచే ప్రాంతాలు (Jurisdictions that do not or insufficiently apply the FATF Recommendations)**FATF సిఫారసులు అమలుపరచని/అసంపూర్ణంగా అమలుపరిచే దేశాలను గుర్తించేందుకు, రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు ప్రకటించే (బహిరంగంగా లభ్యమయే), నివేదికలను పరిశీలించవలెను. FATF నివేదికలో, తెలిపిన దేశాల, AML/CFT లోపాలవల్ల కలిగే నష్టభయాలను, పరిగణనలోనికి తీసుకోవలెను. FATF సిఫారసులను / పరిధులను, అమలుపరచని / అసంపూర్ణంగా అమలుపరిచే దేశాలలో లేక వ్యక్తులతో (లీగల్ వ్యక్తులు, ఇతర ఆర్థిక సంస్థలతో సహా), వ్యాపార ఇతర లావాదేవీలు జరుపుటలో ప్రత్యేక శ్రద్ధవహించవలెను. వివరణ: సెక్షన్ 55 a మరియు bలో తెలిపిన ప్రక్రియ కారణంగా, FATF నివేదికలోగల దేశాలతో, ఆర్ ఇలు చట్టబద్ధమైన వాణిజ్య/వ్యాపార లావాదేవీలు కలిగి ఉండుటలో నిషేధములేదు. FATF నివేదికలలో తెలిపిన పరిధులలో, FATF సిఫారసులను అమలుపరచని/ అసంపూర్ణంగా అమలు పరిచే, దేశాలలోని వ్యక్తులు (లీగల్ వ్యక్తులు, ఇతర ఆర్థిక సంస్థలతో సహా) లావాదేవీల నేపథ్యం, ప్రయోజనాలు పరిశీలించి, వాస్తవాలను లిఖిత పూర్వకంగా నమోదుచేసి, రిజర్వ్ బ్యాంక్ లేక ఇతర సంబంధిత అధికారులు కోరినప్పుడు, సమర్పించవలెను.

## అధ్యాయం X

## ఇతర ఆదేశాలు

## (Other Instructions)

**56. సమాచారం గోప్యంగా ఉంచవలసిన కర్తవ్యం మరియు సమాచారం పంచుకొనుట**

(a) ఖాతాదారులతో సంబంధం, ఒప్పందరీత్యా కల్గినది గనుక, బ్యాంకులు ఖాతాదారుల సమాచారం, గోప్యంగా ఉంచవలెను.

(b) ప్రభుత్వం లేక ఇతర సంస్థలు కోరినప్పుడు, ఖాతాదారుల సమాచారం అందించే ముందు, అట్టి సమాచారం అందించుట బ్యాంకు లావాదేవీల గోప్యతకు సంబంధించిన చట్టాల ఉల్లంఘున లేదని, శ్రద్ధ వహించవలెను.

(c) ఈ క్రింది సందర్భాలు, పై నిబంధనకు మినహాయింపులు:సమాచారం, చట్ట ప్రకారం కోరినప్పుడు; సమాచారం బహిరంగ పరచుట, ప్రజలయెడ బాధ్యత అయినప్పుడు; బ్యాంకు హితంకొరకు; మరియు,ఖాతాదారు ప్రత్యక్ష / పరోక్ష అంగీకారంతో

(d) బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 లో నిర్దేశించిన విధంగా సమాచారం, గుప్తంగా ఉంచవలెను.

**57. సి డి డి ప్రక్రియ, కె వై సి సమాచారం, కేంద్రీయ కె వై సి రికార్డుల రిజిస్ట్రీతో (CKYCR) పంచుకొనుట :** నిబంధనల అనుసారం, సవరించిన కె వై సి టెమ్ప్లేట్ల (templates) ద్వారా సి కె వై సి ఆర్ తో పంచుకొనుటకు, ఆర్ ఇ లు వ్యక్తుల, లీగల్ వ్యక్తుల సమాచారం సేకరించి పెట్టుకోవలెను. కేంద్ర ప్రభుత్వం, వారి గజెట్ నోటిఫికేషన్ No.S.O.3183 (E) తేదీనవంబర్ 26, 2015, సెంట్రల్ రిజిస్ట్రీ ఆఫ్ సెక్యూరిటైజేషన్ అసెట్ రికన్స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆఫ్ ఇండియా (CERSAI) కు, సి కె వై సి ఆర్ విధులు నిర్వర్తించుటకు అధికారమిచ్చినది. సి కె వై ఆర్ సి యొక్క క్రియాత్మక వినియోగం (live run) జులై 15, 2016 నుండి, వ్యక్తిగత ఖాతాలతో ప్రారంభించి, దశలవారీగా మొదలవుతుంది. తదనుసారంగా, ఆర్ ఈలు ఈ క్రింది చర్యలు తీసుకోవలెను:

ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్) నిబంధనలు, 2005 ప్రకారం, షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు (ఎస్ సి బిలు), జనవరి 1, 2017 తేదీ, ఆతదుపరి తెరిచిన వ్యక్తిగత ఖాతాల కె వై సి వివరాలు, తప్పనిసరిగా CERSAI కి అప్లోడ్ చేయవలెను. అయితే, ఈ వివరాలు అప్లోడ్ చేయుటకు వారికి ఫిబ్రవరి 1, 2017 తేదీవరకు గడువు కలదు. ఎస్ సి బిలు కాకుండా ఇతర ఆర్ ఇలు, ఏప్రిల్ 1, 2017 తేదీ ఆతరువాత తెరిచిన అన్నివ్యక్తిగత ఖాతాల కె వై సి వివరాలు, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ (మైంటెనెన్స్ ఆఫ్ రికార్డ్స్) నిబంధనలు, 2005 అనుసారం, CERSAI కి అప్లోడ్ చేయవలెను.

కె వై సి వివరాలు అప్‌లోడ్ చేయుటకు, మార్గదర్శకాలు (వెర్షన్ 1.1) CERSAI చే విడుదలచేయబడినవి. ఇంతేగాక, ఆర్ ఇ ల వినియోగం కొరకు, CERSAI పరీక్షణా వ్యవస్థ (Test Environment) కల్పించినది.

**58. ఫారిన్ అకౌంట్ టాక్స్ కంప్లైయన్స్ ఏక్ట్ (FATCA) మరియు కామన్ రిపోర్టింగ్ స్టాండర్డ్స్ (CRS) ప్రకారం నివేదికలు సమర్పించుటకు ఆవశ్యతలు** : FATCA మరియు CRS క్రింద ఆర్ ఇలు, ఆదాయ పన్ను నిబంధనలు 114 F,114 G మరియు 114 H అనుసరించి, వారు 114 F క్రింద రిపోర్టింగ్ ఆర్థిక సంస్థ అవునని, నిర్ణయించుకోవలెను. అయినచో, ఆవశ్యతలు పాటించుటకు ఈక్రింది చర్యలు తీసుకోవలెను:

(a) ఆదాయపన్ను శాఖ, ఇ-ఫైలింగ్ పోర్టల్ https://icometaxindiaefiling.gov.in/post login→My Account→ నందు, రిపోర్టింగ్ ఆర్థిక సంస్థ నమోదు చేసుకోవలెను.

(b) నిర్దేశిత డైరెక్టర్, డిజిటల్ సంతకం వినియోగించి, ఫారం 61 B లేదా 'NIL' నివేదిక ఆన్‌లైన్‌లో సమర్పించవలెను. ఈ సందర్భంగా, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (CBDT) తయారుచేసిన పథకం చూడవలెను.

వివరణ: నిబంధన 114 H ప్రకారం నివేదించవలసిన ఖాతాలు గుర్తించుటకొరకు, డ్యూ డిలిజెన్స్ ప్రక్రియ జరుపుటకు, ఆర్ ఇలు, ఫారిన్ ఎక్స్చేంజ్ డీలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (FEDAI) ప్రకటించిన స్పాట్ రిఫరెన్స్ రేట్లు, సంప్రదించవలెను.

(c) నిబంధన 114 H అనుసారంగా, నివేదించవలసిన ఖాతాలు గుర్తించి, డ్యూ డిలిజెన్స్ ప్రక్రియ జరుపుటకు, వాటి నమోదు/ నిర్వహణకు అవసరమైన సాంకేతిక వ్యవస్థ నెలకొల్పవ లెను.

(d) సాంకేతిక వ్యవస్థ ఆడిట్ చేయుటకు, ఆదాయపన్ను నిబంధనలు 114 F, 114 G, 114 H అమలుపరుచుటకు, తగిన విధానం రూపొందించవలెను.

(e) ఇవి అమలుజరిగేలా పర్యవేక్షించుటకు, నిర్దేశిత డైరెక్టర్ లేక అదే హోదాలోని ఇతర అధికారి ఆధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీ నియమించవలెను.

(f) సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ఎప్పటికప్పుడు వారి వెబ్‌సైట్ http://www.incometaxindia.gov.in/pages/default.aspx లో ప్రకటించే,

నవీకరించిన ఆదేశాలు / నిబంధనలు /మార్గదర్శకాలు / పత్రికా ప్రకటనలు, అమలుజరుగునట్లు రూఢిపరచుకోవలెను. ఆర్ ఇలు, ఈ క్రింది అంశాలు గుర్తుంచుకోవలెను:FATCA మరియు CRSపై నవీకరించిన గైడెన్స్ నోట్. నిబంధన 114 H (8) క్రింద జారీచేసిన పత్రికా ప్రకటన - 'ఆర్థిక ఖాతాల ముగింపు' (Closure of Financial Accounts). **59. చెల్లింపు సాధనాలు సమర్పించుటకు కాలపరిమితి (Period for Presenting Payment Instruments)** చెక్కులు / డ్రాఫ్టులు / పే ఆర్డర్లు / బ్యాంకర్ల చెక్కులు, అవి జారీచేసిన తేదీనుండి, మూడునెలల తరువాత సమర్పిస్తే, చెల్లింపుచేయరాదు.

**60. బ్యాంకు ఖాతాల నిర్వహణ మరియు 'మనీ మ్యూల్స్' (Operation of Bank Accounts & Money Mules)**

మూడవ పార్టీలద్వారా డిపాజిట్ అకౌంట్లలో చొరబడి, దగాకోరు పథకాల (ఉదా: ఫిషింగ్, గుర్తింపు చౌర్యం) సొమ్ము లాండరింగ్ చేసే నేరస్థుల (మనీ మ్యూల్స్) కలాపాలు నివారించుట కొరకు, ఖాతాలు తెరుచుటకు, లావాదేవీల పర్యవేక్షణకు జారీచేసిన ఆదేశాలు తు చ తప్పకుండా పాటించవలెను. ఏదేని ఖాతా, 'మనీ మ్యూల్ తెరిచినది', నిర్వహించబడుతున్నది అని రుజువయితే, బ్యాంకు ఆదేశాలు పాటించలేదని నిర్ధారించబడును.

**61. 'అకౌంట్ పేయీ' చెక్కుల సొమ్ము వసూలు (Collection of Account Payee Cheques)**

లబ్ధిదారులు వారి ఖాతాదారులు కానిచో, 'అకౌంట్ పేయీ' చెక్కులు వసూలు చేయరాదు. బ్యాంకులు వారి విచక్షణమేరకు, రూ. 50 వేలవరకు వారి ఖాతాదార్లయిన కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీల తరఫున వసూలుచేయవచ్చు. కాని, లబ్ధిదారు, అట్టి కో-ఆపరేటివ్ సొసైటీయొక్క ఖాతాదారు అయి ఉండవలెను.

**62.** (a) బ్యాంకులు / బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్ బి ఫ్ సిలు), వారి ప్రస్తుత మరియు క్రొత్త ఖాతాదారులకు ఒక యూనిక్ కస్టమర్ ఐడెంటిఫికేషన్ కోడ్ కేటాయించవలెను (యు సి ఐ సి, Unique Customer Identification Code, UCIC).

(b) బ్యాంకులు / ఎన్ బి ఎఫ్ సిలు, అవసరం లేదని భావిస్తే, వాక్- ఇన్ / అరుదుగా వచ్చే వినియోగదారులకు (ప్రి-పైడ్ సాధనాల/ మూడవ పార్టీ ఉత్పత్తుల, కొనుగోలుదారులు) యు సి ఐ సి జారీచేయనక్కరలేదు. అయితే, తరుచుగా వచ్చే వినియోగదారులకు యు సి ఐ సి జారీ చేయవలెను.

**63. నూతన సాంకేతికత – క్రెడిట్ కార్డులు / డెబిట్ కార్డులు / స్మార్ట్ కార్డులు / గిఫ్ట్ కార్డులు / మొబైల్ వాలెట్ / నెట్ బ్యాంకింగ్ / RTGS / NEFT / ECS / IMPS మొ. వి.**

నూతనంగా ప్రవేశపెట్టిన సాంకేతిక ఉత్పత్తులు, మనీ లాండరింగ్ చేయుటకు, ఉగ్రవాదులకు ఆర్థిక సహాయం చేయుటకు వినియోగించకుండా, ఆర్ ఇ లు తగిన జాగరూకత వహించవలెను. నూతన ఉత్పత్తులు / సాంకేతికతలు ప్రవేశపెట్టే ముందు తగిన కె వై సి విధానాలు పాటించవలెను. క్రెడిట్ కార్డు విక్రయాలకు నియమించిన ప్రతినిధులకు కూడా, డ్యూ డిలిజెన్స్ /కె వై సి ప్రక్రియలు అమలుచేయవలెను.

**64. కరస్పాండెంట్ బ్యాంకులు (Correspondent Banks)**

కరస్పాండెంట్ బ్యాంకులను అనుమతించుటకు, బ్యాంకులు వారి బోర్డు లేక ఛైర్మన్ / సి ఇ ఓ / ఎం డి అధ్యక్షతలో కమిటీ అమోదించిన విధానం కలిగిఉండవలెను. ఈ క్రింది అంశాలు ప్రధానమైనవి:బ్యాంకుయొక్క యాజమాన్యం; ప్రధాన వ్యాపార కార్యకలాపాలు; ఏ ఎమ్ ఎల్ / సి ఎఫ్ టి అమలు స్థాయి; ఖాతా తెరుచుటకు కారణం; కరస్పాండెంట్ బ్యాంక్ సేవలు వినియోగించుకొనే మూడవ పార్టీ సంస్థల గుర్తింపు; ఆ దేశంలోని నియంత్రణ / పర్యవేక్షణ వ్యవస్థ వివరాలు సేకరించవలెను. కమిటీ అమోదించిన ప్రతిపాదనలకు, తదుపరి బోర్డ్ సమావేశంలో 'పోస్ట్ ఫాక్టో' (Post facto) అమోదం పొందవలెను.

కరస్పాండెంట్ సంబంధాలు నెలకొల్పిన ప్రతి బ్యాంకు బాధ్యతలు, స్పష్టంగా పత్రములో ఉంచుకొనవలెను.'పేయబుల్-త్రూ' ఖాతాల విషయంలో, రెస్పాండెంట్ బ్యాంక్, ఖాతాలు నేరుగా అందుబాటులోగల ఖాతాదారుల గుర్తింపు నిర్ధారించుకొన్నదని, నిరంతర డ్యూ డిలిజెన్స్ కొనసాగిస్తోందని, రూఢిపరచుకోవలెను. కరస్పాండెంట్ బ్యాంక్ కోరిన వెంటనే, రెస్పాండెంట్ బ్యాంక్ ఖాతాదారుల గుర్తింపు వివరాలు ఇవ్వగలదని, నిశ్చయపరచుకోవలెను.'షెల్ బ్యాంకుతో', కరస్పాండెంట్ బ్యాంకు సంబంధం ఏర్పరుచుకోరాదు. కరస్పాండెంట్ బ్యాంకులు, వారి ఖాతాలను 'షెల్ బ్యాంకులు'

వినియోగించుకొనుటకు అనుమతించవని, ధృవపరచుకోవలెను. కీలకమైన లోపాలు గల ప్రాంతాలలోని లేక FATF సిఫారసుల అమలుపరుచుటలో వెనుకబడి ఉన్న బ్యాంకులతో, కరస్పాండెంట్ సంబంధం ఏర్పరుచుకొనుటలో అప్రమత్తముగా ఉండవలెను.

రెస్పాండెంట్ బ్యాంకులు కె వై సి / ఏ ఎమ్ ఎల్ విధానాలు /ప్రక్రియలు కలిగి ఉన్నవని, కరస్పాండెంట్ ఖాతాలలో లావాదేవీలపై కఠినమైన 'డ్యూ డిలిజెన్స్' విధానాలు అమలుపరచగలవని, నిశ్చయం చేసుకోవలెను.

**65. తంతి బదిలీ (Wire Transfer)**

ఆర్ ఇలు తంతి బదిలీలు చేయునప్పుడు ఈ క్రిందివి పాటించవలెను:దేశం బయటినుండి వచ్చిన తంతి బదిలీలు, క్రెడిట్ / డెబిట్ కార్డులతోసహా, పంపిన వారి పేరు, చిరునామా మరియు ఖాతా నంబరు, ఖాతా లేనిచో, యూనిక్ రిఫరెన్స్ నంబరు, స్పష్టంగా కలిగి ఉండవలెను. మినహాయింపు: పంపిన వారు, లబ్ధిదారు ఇరువురూ, బ్యాంకులు లేక ఆర్థిక సంస్థలు అయినప్పుడు, బ్యాంకుల మధ్య బదిలీలకు / సెటిల్‌మెంట్లకు, పై నియమం పాటిచనవసరం లేదు.దేశీయ తంతి బదిలీలు, రూ. ఏభై వేలు అంతకు మించి, ఉన్నప్పుడు, పంపేవారి పేరు, చిరునామా, ఖాతా నంబరు కలిగి ఉండవలెను. ఖాతాదారు ప్రయత్నపూర్వకంగా, ఏభై వేలకు తక్కువ మొత్తం బదిలీ చేస్తుంటే, (రిపోర్ట్ చేయవలసిన, పర్యవేక్షించవలసిన మొత్తానికి తక్కువగా ఉండుటకొరకై) వారి వ్యక్తిగత గుర్తింపు నిర్ధారించుకోవలెను. ఒక వేళ, ఖాతాదారు సహకరించకపోయినట్లయితే, గుర్తించుటకు ప్రయత్నించి, FIU-INDకి STR చేయవలెను.ఆర్డరు చేసిన బ్యాంకు, తంతి బదిలీలు పంపినవారి వివరాలు కనీసం ఐదు ఏళ్ళు భద్రపరచవలెను. మధ్యవర్తిగా వ్యవహరించే బ్యాంక్, పంపినవారి సమాచారం (తంతి బదిలీతో జతచేసిన), అట్టిపెట్టుకోవలెను.సొమ్ము అందుకునే మధ్యవర్తి బ్యాంకు, పంపినవారి పూర్తి సమాచారం బదిలీ చేయవలెను. సాంకేతిక పరిమితులవల్ల అది సాధ్యపడకపోతే, సమాచారం ఐదు సంవత్సరాలు భద్రపరచవలెను. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ / ప్రోసెక్యూషన్ అధికారులు, తంతి బదిలీలపై సమాచారం కోరినప్పుడు వెంటనే అందజేయవలెను.పూర్తి సమాచారంలేని తంతి బదిలీల కారణంగా కలగబోయే నష్టభయాన్ని నివారించుటకు, లబ్ధిదారు బ్యాంకువద్ద తగిన వ్యవస్థ ఉండవలెను. పూర్తి సమాచారంలేని, తంతి బదిలీలు,

అనుమానాస్పదమైనవిగా, FIU-IND కి తెలుపవలెను. లబ్ధిదారు బ్యాంకు, ఆర్డరింగ్ బ్యాంకునుండి, పంపినవారి పూర్తి సమాచారం కోరవలెను. వారు సమాచారం సమమకూర్చుటలో విఫలమైతే, లబ్ధిదారు బ్యాంకు ఆర్డరింగ్ బ్యాంకుతో సంబంధం, పరిమితి చేయవలెను లేదా పూర్తిగా రద్దు చేయవలెను.

**66. డిమాండ్ డ్రాఫ్టుల జారీ మరియు చెల్లింపు (Issue and Payment of Demand Drafts)**

ఏభై వేల రూపాయిలకు మించి, డిమాండ్ డ్రాఫ్టులు / మైల్, టెలిగ్రాఫిక్ బదిలీలు /NEFT / IMPS ఇతర రీతులలో మరియు ట్రావెలర్స్ చెక్కుల జారీ, కేవలం ఖాతాదారు ఖాతాకు డెబిట్ చేయుటద్వారా లేక చెక్కుల ద్వారా మాత్రమే చేయవలెను. నగదు ద్వారా చేయరాదు.

**67. పి ఏ ఎన్ (PAN) నంబరు పేర్కొనుట (Quoting of PAN)**

ఆదాయ పన్ను నిబంధన 114 B అనుసరించి, (బ్యాంకులకు వర్తించే), లావాదేవీలు చేయునప్పుడు, ఖాతాదారు పి ఏ ఎన్ తెలుసుకొని, సరిచూచుకొనవలెను. పి ఏ ఎన్ లేనిచో, ఫారం 60 పొందవలెను.

**68. మూడవ పార్టీ ఉత్పత్తుల విక్రయం (Selling Third party Products)**

అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, మూడవపార్టీ ఉత్పత్తులు విక్రయించే, ఆర్ ఇలు, ఈ క్రింది మార్గదర్శకాలు పాటించవలెను:

(a) మార్గదర్శకాలు సెక్షన్ 13 (e) ప్రకారం, ఏభై వేల రూపాయిల పైన లావాదేవీలు జరిపే వాక్-ఇన్ వినియోగదారుడి వ్యక్తిగత గుర్తింపు, చిరునామా, ధృవపరచుకోవలెను.

(b) అధ్యాయం VII సెక్షన్ 45 లో తెలిపిన విధంగా, మూడవ పార్టీ ఉత్పత్తుల వివరాలూ, తత్సంబంధిత రికార్డులు నిర్వహించవలెను.

(c) మూడవ పార్టీ / వాక్-ఇన్ వినియోగదారుల వివరాలు పొందుపరిచి, హెచ్చరికలు జారీ చేయుటకు, విశ్లేషించుటకు, తగిన AML సాఫ్ట్వేర్ కలిగి ఉండవలెను.

(d) ఏభై వేల రూపాయిలు అంతకుమించిన లావాదేవీలు:-

ఖాతాదారు ఖాతాకు డెబిట్ లేక చెక్కు ద్వారా మాత్రమే చేయవలెను మరియు ఖాతాదారుల, వాక్-ఇన్ వినియోగదారుల పి ఏ ఎన్ సేకరించి ధృఢిపరచుకోవలెను.

(e) పైన (d) లో పేర్కొన్న ఆదేశాలు, ఏభైవేలు అంతకు మించిన, ఆర్ ఇల స్వంత ఉత్పాదనలకు, క్రెడిట్ కార్డ్ బకాయిల చెల్లింపుకు, ట్రావెల్ కార్డ్  విక్రయానికి, కార్డ్ విలువ తిరిగి భర్తీ చేయుటకు కూడా వర్తిస్తాయి.

**69. కో-ఆపరేటివ్ బ్యాంకులు, చెక్కుల ముఖ విలువ (ఎట్ పార్) పొందే సౌకర్యం (At-par Cheque Facility availed by Co-operative Banks)**

(a) వాణిజ్య బ్యాంకులు, కో-ఆపరేటివ్ బ్యాంకులకు కల్పించే ఎట్-పార్ సౌకర్యం పర్యవేక్షించవలెను. దీనివల్ల నష్టభయం, లేక వారి పేరుకు భంగం కలిగే అస్కారం లేకుండా, ఈ ఏర్పాట్లను సమీక్షించవలెను.

(b) అమలులో ఉన్న కె వై సి / ఏ ఎమ్ ఎల్ నిబంధనలు ఖాతాదారులైన కో-ఆపరేటివ్ బ్యాంకులు / సొసైటీలు పాటిస్తున్నాయని నిర్ధారణకు, వారి రికార్డులు పరీక్షించే హక్కు, బ్యాంకులకు గలదు.

(c) కో-ఆపరేటివ్ బ్యాంకులు:-

i. ఎట్-పార్ సౌకర్యం ఈక్రింది సందర్భాలలో వినియోగించుకోవలెను:

వారి స్వంతానికి;కె వై సి నిబంధనలకు అనుగుణంగా ఉన్న, వారి ఖాతాదారులకు (ఏభై వేల రూపాయిలు అంతకు మించిన లావాదేవీలకు తప్పనిసరిగా ఖాతాదారు, ఖాతాకు డెబిట్  ద్వారా మాత్రమే చేయవలెను);ప్రతి వాక్-ఇన్ వినియోగదారునికి, రూ. ఏభై వేలకు లోపు, నగదుద్వారా.

ii. దరఖాస్తుదారు పేరు, ఖాతా నంబరు, లబ్ధిదారు వివరాలు, ఎట్-పార్ చెక్కు జారీచేసినతేదీ, ఈ సౌకర్యం అందిస్తున్న వాణిజ్య బ్యాంకులో గల నిల్వ, డ్రాయింగ్ ఏర్పాట్లు మొదలైన వివరాల రికార్డ్, నిర్వహించవలెను:

iii. ఎట్-పార్ చెక్కులు, విలువతో నిమిత్తం లేకుండా, 'అకౌంట్ పేయీ' క్రాసింగ్ చేయవలెను

**70. ప్రి-పైడ్ చెల్లింపు సాధనాల (పి పి ఐ) జారీ (Issuance of Pre-paid Payment Instruments):**

పి పి ఐ లు జారీచేసేవారు, భారతీయ రిజర్వ్  బ్యాంకు, డిపార్ట్మెంట్ ఆఫ్  పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ (Department of Payment and Settlement Systems, RBI),

సమగ్ర మార్గదర్శకాల సర్క్యులర్ ద్వారా జారీచేసిన ఆదేశాలు, ఖచ్చితముగా పాటించవలెను.

**71. ఉద్యోగుల నియామకం, వారి శిక్షణ (Hiring of Employees and Employees Training)**

సిబ్బంది నియామకంలో భాగంగా, తగిన వడపోత వ్యవస్థ కల్పించవలెను. ఏ ఎం ఎల్ / సి ఎఫ్ టి (AML / CFT) విధానాలలో తగిన పరిజ్ఞానం కొరకు, సిబ్బందికి, శిక్షణా కార్యక్రమాలు కొనసాగించవలెను. సేవా సిబ్బంది (Frontline staff); అమలు సిబ్బంది (Compliance Staff); క్రొత్త ఖాతాదారులతో వ్యవహరించే సిబ్బందికి, శిక్షణ ప్రాధాన్యతలు వేరుగా ఉండవలెను. సేవా సిబ్బందికి, విధానాలు అంతగా తెలియని ఖాతాదార్లతో ప్రవర్తించుటకు తగిన శిక్షణనీయవలెను. ఆర్ ఇ విధానాలు, నియంత్రణ తత్సంబధిత అంశాలు, AML / CFT క్షుణ్ణంగా తెలిసి, శిక్షణ పొందిన సిబ్బందిని, ఆడిట్ కొరకు వినియోగించవలెను.

**72. ఎస్ బి ఎఫ్ సిలు / అర్ ఎస్ బి సిలు మరియు వీరిచే అధికారమీయ బడిన వ్యక్తులు, బ్రోకర్లు, ఏజంట్లు మొ. వారిచే కె వై సి మార్గదర్శకాల అమలు (Adherence to Know Your Customer (KYC) Guidelines by NBFCs/RNBCs and persons authorized by NBFCs/RNBCs including Brokers/ Agents etc.)**

ఎన్ బి ఎఫ్ సిలు/ ఆర్ ఎన్ బి సిలచే డిపాజిట్లు సేకరించుటకు అనుమతించబడిన వ్యక్తులు, వారి బ్రోకర్లు / ఏజంట్లు, ఎన్ బి ఎఫ్ సిలు/ఆర్ ఎన్ బి సిలకు వర్తించే కె వై సి మార్గదర్శకాలకు పూర్తిగా అనుగుణంగా ఉండవలెను. కె వై సి మార్గదర్శకాల అమలు ధృవీకరించుటకు, రిజర్వ్ బ్యాంకుకు పూర్తి సమాచారం సమర్పించవలెను. ఎన్ బి ఎఫ్ సిలు / ఆర్ ఎన్ బి సిలు అనుమతించిన వ్యక్తులు, బ్రోకర్లు, ఏజంట్లు, ఏవేని ఉల్లంఘనలకు పాలుపడితే, దానికి సదరు ఎన్ బి ఎఫ్ సిలు / ఆర్ ఎన్ బి సిలు పూర్తిగా బాధ్యులు. వారిచే అనుమతించబడిన వ్యక్తులు, బ్రోకర్లు, ఏజంట్లు మొ. వారు, వారి ఖాతా పుస్తకాలను (కంపెనీ, బ్రోకరేజికి సంబంధించినంతవరకు) కోరినప్పుడు, ఆడిట్ /తనిఖీకొరకై, సమర్పించవలెను.

## అధ్యాయం XI

## నిబంధనల రద్దు (Repeal Provisions)

**73.** ఈ మార్గదర్శకాల జారీతో, అనుబంధంలో (Annexure) పేర్కొన్న రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలు / మార్గదర్శకాలు రద్దు అయినవి.

**74.** పై సర్క్యు లర్లద్వారా ఈయబడిన అనుమతులు / ఎకనాలెడ్జ్‌మెంట్లు, ఈ మార్గదర్శకాల అనుసారం ఇవ్వబడినట్లు భావించవలెను.

**75.** ఈ మార్గదర్శకాలు అమలులోకివచ్చే తేదీవరకు, రద్దుచేయబడిన సర్క్యులర్లు అమలులో ఉన్నట్లు భావించవలెను.

## **అనుబంధం I (Annexure I)**

## **చట్టవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) చట్టం, 1967, సెక్షన్ 51 A,**

## **(The Unlawful Activities (Prevention) Act, 1967)**

## **అమలుచేసే విధానంపై ప్రభుత్వ ఆదేశం**

ఫైల్ నం. 17015/10/2002-ఐ ఎస్-VI

భారత ప్రభుత్వం

గృహ మంత్రిత్వ శాఖ

అంతర్గత భద్రత – I విభాగము

న్యూ ఢిల్లీ, తేదీ 27 ఆగస్ట్, 2009

1. గవర్నర్, భారతీయ రిజర్వ్ బ్యాంక్
2. ఛైర్మన్, సెక్యూరిటీస్ & ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
3. ఛైర్మన్, ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవెలప్మెంట్ అథారిటీ, హైదరాబాద్
4. విదేశీ కార్యదర్శి, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ
5. ఆర్థిక కార్యదర్శి, ఆర్థికమంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ
6. రెవెన్యూ కార్యదర్శి, రెవెన్యూ విభాగము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ
7. డైరెక్టర్, ఇంటెలిజెన్స్ బ్యూరో, న్యూ ఢిల్లీ
8. అదనపు కార్యదర్శి, ఆర్థిక సేవల విభాగము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ
9. అన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు

### **ఆదేశము**

### **చట్ట విరుద్ధ కార్యకలాపాల (నిరోధక) చట్టం, 1967,**

### **సెక్షన్ 51A, అమలుకై ఆదేశాలు**

సవరించబడిన చట్టవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) చట్టం, 1967 (యు ఏ పి ఏ, UAPA), 31. 12. 2008 తేదీన ప్రకటించబడినది. ఇతర సవరణలేగాక, సెక్షన్ 51 A చేర్చబడినది. సెక్షన్ 51 A ఈక్రింద వివరించబడినది:

"51A. ఉగ్రవాదచర్యలు, నిరోధించుటకు, ఎదుర్కొనుటకు, కేంద్ర ప్రభుత్వానికి, ఈ క్రింది అధికారాలు గలవు-

(a) ఆదేశానికి జతచేసిన షెడ్యూలులోని జాబితాలోగల వ్యక్తులు / సంస్థలు, లేక ఏ ఇతర వ్యక్తిగాని, ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నా/ లేక పాల్పడుతున్నట్లు అనుమానంకలిగినా, అట్టివారి నిధులు, ఆస్తులు, ఆర్థిక వనరులు స్తంభింపచేయవచ్చును, స్వాధీనం చేసుకొనవచ్చును, జప్తు చేయవచ్చును;

(b) ఆదేశానికి జతచేసిన షెడ్యూలులోని జాబితాలోగల వ్యక్తులకుగాని సంస్థలకుగాని లేక ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న/ లేక పాల్పడుతున్నారని అనుమానం కలిగినవ్యక్తులకు, ఎవరేని వ్యక్తిగాని సంస్థగాని, నిధులు / ఆస్తులు/ ఆర్థిక వనరులు లేక తత్సంబంధిత సేవలు సమకూర్చుట నిషేధించుట;

(c) ఆదేశానికి జతచేసిన షెడ్యూలులోని జాబితాలో గల వ్యక్తులు లేక ఉగ్రవాదచర్యలకు పాల్పడుతున్న/ లేక పాల్పడుతున్నారని అనుమానం కలిగిన వ్యక్తులకు, దేశంలో ప్రవేశించుట / దేశంగుండా ప్రయాణించుట, నిరోధించుట."

**చట్టవిరుద్ధ చర్యల (నిరోధక) చట్టం, "ఆదేశం" పదాన్ని, ఈక్రింది విధంగా నిర్వచించినది:**

"ఆదేశం" అనగా, ఉగ్రవాద నిరోధక మరియు అణచివేత (భద్రతా మండలి తీర్మానాల అమలు) ఆదేశం, 2007, (Prevention and Suppression of Terrorism (Implementation of Security Council Resolutions) Order, 2007), ఎప్పటికప్పుడు చేసే సవరణలతోసహా.

సెక్షన్ 51 A లోని నిబంధనలు సత్వరంగా, సమర్థవంతంగా అమలుచేయుటకు, ఈ క్రింది విధానం అనుసరించవలెను :-

**యు ఏ పి ఏ నోడల్ అధికారుల నియామకం, వారి వివరాల ప్రకటన**

2. యు ఏ పి ఏ నోడల్ అధికారుల నియామకం, వారి వివరాల ప్రకటనకు సంబంధించి –

(i) IS-I విభాగానికి, యు ఏ పి ఏ నోడల్ ఆఫీసరు, సంయుక్త కార్యదర్శి (IS-I), గృహ మంత్రిత్వ శాఖ (Joint Secretary (IS-I), Ministry of Home Affairs). ఆయన

సంప్రదింపు వివరాలు – ఫోన్: 011-23092736; ఫాక్స్: 011-23092569; ఇ-మైల్ – jsis@nic.in

(ii) విదేశీ మంత్రిత్వ శాఖ; ఆర్థిక వ్యవహారాల విభాగము; MHA యొక్క, విదేశీయుల విభాగము; FIU-IND; RBI, SEBI, IRDA (ఇకపై, నియంత్రణాధికారులు, Regulators, అని పిలువబడతారు) యు ఏ పి ఏ నోడల్ అధికారిని నియమించి, వారి పేరు సంప్రదింపు వివరాలు, గృహ మంత్రిత్వ శాఖ (ఎం ఎచ్ ఏ, MHA), IS-I విభాగానికి, తెలియచేస్తారు.

(iii) రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, హోం డిపార్ట్‌మెంటు, ప్రిన్సిపల్ సెక్రటరీ / సెక్రటరీ హోదాకు తక్కువ కానివారిని, యు ఎ పి ఏ నోడల్ అధికారిగా నియమించి, వారి పేరు, సంప్రదింపు వివరాలు, ఎం ఎచ్ ఏ, IS-I విభాగానికి తెలియచేస్తారు.

(iv) ఎం ఎచ్ ఏ లోని IS-I విభాగం, అందరు యు ఏ పి ఏల సమగ్ర జాబితా తయారుచేసి, ప్రతి యు ఏ పి ఏకు పంపుతారు.

(v) యు ఏ పి ఏ అధికారుల సమగ్ర జాబితాను, ఆర్ బి ఐ, బ్యాంకులకు; SEBI, IRDA, వారిచే నియంత్రించబడే స్టాక్ ఎక్స్ఛేంజిలకు / డిపాజిటరీలకు/ మధ్యవర్తి సంస్థలకు పంపుతారు.

(vi) యు ఏ పి ఏ నోడల్ అధికారుల సమగ్ర జాబితా, ప్రతి సంవత్సరం, జులై నెలలో మరియు దానిలో మార్పులు కలిగినప్పుడు, ఎం ఎచ్ ఏ లోని, IS-I విభాగపు నోడల్ అధికారికి పంపలెను. IS-I సంయుక్త కార్యదర్శి, ఎం ఎచ్ ఏ లోని నోడల్ అధికారిగనుక, విదేశీ మంత్రిత్వ శాఖ / ఆర్థిక వ్యవహారాల విభాగము, MHA లోని, విదేశీయుల విభాగము, RBI, SEBI, IRDA మరియు FIU-IND లోని నోడల్ అధికారులకు, పంపుతారు.

**నిర్దేశిత వ్యక్తుల / సంస్థల జాబితా ప్రచారం చేయుట (Communication of the List to the Designated Individuals / Entities)**

3. నిర్దేశిత వ్యక్తులకు /సంస్థలకు జాబితా ప్రచారం చేయుటకు:-

(i) విదేశీ మంత్రిత్వ శాఖ, వ్యక్తుల/ సంస్థల జాబితాను సక్రమంగా నవీకరించును (UN ఆంక్షలకు లోబడి). జాబితాను సవరించిన ప్రతిసారీ, విదేశీ మంత్రిత్వ శాఖ, దానిని

నియంత్రణాధికారులు / FIU-IND / IS-I విభాగం / MHA లోని విదేశీయుల విభాగాలకు, ఎలక్ట్రానిక్ మాధ్యమంలో పంపుతుంది.

(ii) నియంత్రణాధికారులు, పైన (i) లో తెలిపిన జాబితాలను (నిర్దేశిత జాబితాలు), బ్యాంకులకు, సెబిచే నియంత్రించబడే స్టాక్ ఎక్స్చేంజిలకు; మరియు ఇన్స్యూరెన్స్ కంపెనీలచే నియంత్రించబడే డిపాజిటరీలకు, మధ్యవర్తులకు, పంపుతారు.

(iii) MHA, IS-I విభాగం, నిర్దేశిత జాబితాలను, అన్ని రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల, యు ఏ పి ఏ నోడల్ అధికారులకు పంపుతారు.

(iv) MHA, విదేశీయుల విభాగం, నిర్దేశిత జాబితాలను, వలస అధికారులకు (ఇమిగ్రేషన్ అథారిటీస్, Immigration Authorities) మరియు భద్రతా సంస్థలకు (Security Agencies) పంపుతారు.

**బ్యాంక్ అకౌంట్లు, స్టాక్, బీమా పాలిసీల రూపంలో  కలిగియున్న నిధులు, విత్త సంపద లేక ఆర్థిక వనరులు లేక సంబంధితసేవలకు సంబంధించి**

**(Regarding Funds, Financial Assets or Economic Resources or related Services held in the form of Bank Accounts, Stocks or Insurance Policies etc.)**

4. బ్యాంక్ అకౌంట్లు, స్టాక్, బీమా పాలిసీల రూపంలో కలిగియున్న నిధులు, విత్త సంపద లేక ఆర్థిక వనరులు లేక తదితర సేవలకు సంబంధించి, నియంత్రణాధికారులు (ఆర్ బి ఐ, బ్యాంకులకు; SEBI, IRDA, వారిచే నియంత్రించబడే స్టాక్ ఎక్స్చేంజిలకు / డిపాజిటరీలకు/ మధ్యవర్తి సంస్థలకు) ఈ క్రింది ఆవశ్యకమైన అంశాలు పాటించవలెనని, మార్గదర్శకాలు జారీ చేస్తారు-

(i) నవీకరించిన నిర్దేశిత జాబితాలను ఎలక్ట్రానిక్ మాధ్యమంలో నిర్వహిస్తూ, పరామితుల (parameters) ప్రకారం, అదేశంయొక్క షెడ్యూలులో పేర్కొన్న వ్యక్తులు లేక సంస్థలు (ఇకపై నిర్దేశించిన వ్యక్తులు/సంస్థలుగా పిలువబడతారు), నిధులు, విత్త సంపద, ఆర్థిక వనరులు లేక తత్సంబంధిత సేవలు, బ్యాంకు అకౌంట్ల, స్టాక్, బీమా పాలిసీల రూపంలో వారివద్ద కలిగి ఉన్నారా అని ఎల్లప్పుడూ, ధృవపరచుకోవలెను.

(ii) వారి ఖాతాదారుల వివరాలు, నిర్దేశిత వ్యక్తులు / సంస్థలతో పోలి ఉన్నట్లయితే, బ్యాంకులు, సెబి, బీమా కంపెనీల నియంత్రణలోనున్న స్టాక్ ఎక్స్చేంజిలు / డిపాజిటరీలు / మధ్యవర్తులు, ఆ విషయం కనుగొన్న 24 గంటలు మించకుండా, అట్టి ఖాతాదారుల నిధులు, విత్త సంపదలు, ఆర్థిక వనరులు లేదా సంబంధిత సేవల పూర్తి వివరాలు, సంయుక్త కార్యదర్శి, IS-I, గృహ మంత్రిత్వ శాఖకు తెలుపవలెను (ఫాక్స్: 011-23092569, ఫోన్: ఒ011-2309 2736). వివరాలు పోస్ట్‌ద్వారా తెలుపుటయేగాక, తప్పనిసరిగా ఇ-మైల్ ద్వారా (jsis@nic.in) పంపవలెను

(iii) బ్యాంకులు, సెబి మరియు బీమా కంపెనీలచే నియంత్రించబడుతున్న, స్టాక్ ఎక్స్చేంజిలు / డిపాజిటరీలు, మధ్యవర్తులు, పైన (ii)లో తెలిపిన సందేశాన్ని, ఖాతా నిర్వహించబడుతున్న రాష్ట్రంలోని / కేంద్రపాలిత ప్రాంతంలోని యు ఏ పి ఏ నోడల్ అధికారికి, నియంత్రణాధికారులకు మరియు FIU-INDకి పంపవలెను.

(iv) ఎవరేని ఖాతాదారుల వివరాలు, నిర్దేశిత వ్యక్తుల/సంస్థల వివరాలతో నిస్సందేహంగా పోలి ఉంటే, బ్యాంకులు / సెబి, బీమా కంపెనీల నియంత్రణలోనున్న డిపాజిటర్లు, మధ్యవర్తులు అట్టి నిర్దేశిత వ్యక్తులు, ఆర్థిక లావాదేవీలు నిర్వహిచుట, నిషేధించి, జాయింట్ సెక్రటరీ IS-I, గృహ మంత్రిత్వ శాఖకు తెలుపవలెను (ఫాక్స్: 011-23092569; ఫోన్: 011-2309 2736). వివరాలు, పోస్ట్‌ద్వారా పంపుటయేగాక, తప్పనిసరిగా ఇ-మైల్‌ద్వారా (jsis@nic.in) పంపవలెను.

(v) బ్యాంకులు, సెబి, బీమా కంపెనీల నియంత్రణలోనున్న స్టాక్ ఎక్స్చేంజిలు / డిపాజిటరీలు, మధ్యవర్తులు, పైన (ii) లో తెలిపిన ఖాతాలలో జరిపిన / జరుపుటకు ప్రయత్నించిన అన్ని లావాదేవీల వివరాలు, 'అనుమానాస్పద లావాదేవీల నివేదిక' (ఎస్ టి ఆర్, Suspicious Transactions Report, STR) ద్వారా, నిర్దిష్టమైన ఫార్మాట్‌లో పంపవలెను.

5. పైన పేర్కొన్న పేరా 3 (ii) లో తెలిపిన వివరాలు అందిన వెంటనే, MHA, IS-I విభాగం, బ్యాంకులు / సెబి, బీమా కంపెనీల నియంత్రణలోగల స్టాక్ ఎక్స్చేంజ్, డిపాజిటరీలు, మధ్యవర్తులు గుర్తించిన వ్యక్తులు / సంస్థల, నిధులు, ఆర్థిక సంపదలు, ఆర్థిక వనరులు లేక తత్సంబధిత సేవలు, నిర్దేశించిన వ్యక్తుల/సంస్థల జాబితాలో వారివేనని

నిర్ధారించుకొనుటకు, రాష్ట్రపోలీస్ మరియు /లేక కేంద్ర దర్యాప్తు సంస్థలద్వారా, పరిశోధన చేయిస్తుంది. ఈ తనిఖీ, వివరాలు అందిన 5 పనిదినాలలోగా పూర్తి అవుతుంది.

6. సదరు ఆస్తులు, నిర్దేశించిన వ్యక్తులు / సంస్థల స్వంతమని లేక వారి నిర్వహణలోగలవని, పరిశోధనలో రుజువయితే, సదరు ఆస్తులు సెక్షన్ 51 A, యు ఏ పి ఏ క్రింద, స్తంభింపచేయమని, పరిశోధన పూర్తి అయిన 24 గంటలలోగా, సంబంధిత బ్యాంకు శాఖకు, డిపాజిటరీ, బీమా కంపెనీ శాఖకు ఎలక్ట్రానిక్ ఆదేశాలు జారీ చేస్తుంది. ఈ విషయం, సంబంధిత నియంత్రణాధికారులకు మరియు FIU-IND కి తెలియచేస్తుంది. ఉగ్రవాద చర్యలకు పాల్పడిన / పాల్పడుటకు ప్రయత్నించారని అనుమానం కలిగిన వ్యక్తులకు / సంస్థలకు, నిధులు, ఆర్థిక సంపద, ఆర్థిక వనరులు లేక తత్సంబంధిత ఇతర సేవలు నిషేధించుటకొరకు, IS-I, MHA యొక్క నోడల్ అధికారి, ఆదేశం ప్రతిని, రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల, ప్రిన్సిపల్ సెక్రటరీ / సెక్రటరీకి పంపుతారు. ఇంతేగాక, సెక్షన్ 51 A క్రింద జారీచేసిన ఆదేశం ప్రతిని, చట్టవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) చట్టం క్రింద చర్యలు ప్రారంభించుటకు, IS-I విభాగం, MHA, యు ఏ పి ఏ నోడల్ అధికారి, అన్ని రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుకు/ పోలీస్ కమిషనర్లకు పంపిస్తారు.

ఈ ఆదేశం, నిర్దేశిత వ్యక్తులకు / సంస్థలకు, ముందు తెలియకుండా, జారీచేయబడుతుంది.

**స్థిరాస్థి రూపంలోగల విత్త సంపద లేక ఆర్థిక వనరులు (Regarding Financial Assets or Economic Resources of the Nature of Immovable Properties)**

7. ఎం ఎచ్ ఏ (MHA), IS-I విభాగం, నిర్దేశిత జాబితాలను, అన్ని రాష్ట్రాల / కేంద్రపాలిత ప్రాంతాల యు ఏ పి ఏ నోడల్ అధికారులకు ఎలక్ట్రానిక్ మాధ్యమ ద్వారా పంపి, నిర్దేశిత వ్యక్తుల / సంస్థల పేర్లను, వారి అధికార పరిధిలోని స్థిరాస్థి రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా తనిఖీ చేయించవలెనని కోరతారు.

8. ఒకవేళ, నిర్దేశిత వ్యక్తులు / సంస్థలు విత్త సంపద, ఆర్థిక వనరులు, స్థిరాస్తి రూపంలో కలిగి ఉన్నట్లయితే, ఆ రాష్ట్రానికి / కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన యు ఏ పి ఏ, అట్టి వ్యక్తుల/ సంస్థల స్థిరాస్తి రూపంలోగల విత్త సంపదల/ ఆర్థిక వనరుల, పూర్తి వివరాలు,

జాయింట్ సెక్రటరీ IS-I, గృహ మంత్రిత్వ శాఖకు తెలుపవలెను (ఫాక్స్: 011-23092569; ఫోన్: 011-2309 2736). వివరాలు, పోస్ట్‌ద్వారా పంపుటయేగాక, తప్పనిసరిగా ఇ-మైల్ ద్వారా (jsis@nic.in) పంపవలెను.

9. రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతపు యు ఏ పి ఏ నోడల్ అధికారి, రిజిస్ట్రార్ (స్థిరాస్తి), పంపిన వివరాలు, నిజంగా నిర్దేశిత వ్యక్తుల/ సంస్థలకు చెందినవేనని నిర్ధారణకొరకు, రాష్ట్ర పోలీస్ ద్వారా దర్యాప్తు జరిపిస్తారు. ఈ దర్యాప్తు, 5 పనిదినాలలోగా పూర్తిచేసి, వివరాలు, వారివేనని నిర్ధారించిన 24 గంటలలోపుగా, సంయుక్త కార్యదర్శి (IS-I), గృహ మంత్రిత్వ శాఖ (ఎమ్ ఎచ్ ఏ, MHA) కు తెలియపరచవలెను. (ఫాక్స్, ఫోన్, ఇ-మైల్ వివరాలు, క్రింద ఇవ్వబడ్డాయి)

10. పై సందేశం యొక్క ప్రతి, జాయింట్ సెక్రటరీ IS-I, గృహ మంత్రిత్వ శాఖకు ఫాక్స్ /ఫోన్ ద్వారా తెలుపవలెను (ఫాక్స్: 011-23092569; ఫోన్: 011-2309 2736). వివరాలు, పోస్ట్‌ద్వారా పంపుటయేగాక, తప్పనిసరిగా ఇ-మైల్‌ద్వారా (jsis@nic.in) పంపవలెను. ఎం ఎచ్ ఏ (MHA), కేంద్ర దర్యాప్తు సంస్థలచేకూడా, విచారణ జరిపించవచ్చు. ఈ విచారణ 5 పని దినాలలోపు పూర్తికావలెను.

11. వివరాలు, నిర్దేశిత వ్యక్తుల/ సంస్థలతో సరిపోతాయని విచారణలో రుజువయినట్లయితే, IS-I విభాగం, ఎం ఎచ్ ఏ, నోడల్ అధికారిచే సంబంధిత రిజిస్ట్రార్ (స్థిరాస్తి) కి మరియు FIU-IND కి, యు ఏ పి ఏ, సెక్షన్ 51 A క్రింద, ఆదేశాలు జారీచేయబడతాయి. ఈ విషయం, సంబంధిత రాష్ట్ర / కేంద్రపాలితప్రాంత యు ఏ పి ఏ నోడల్ అధికారికి తెలియచేయబడుతుంది.

ఈ ఆదేశం, నిర్దేశిత వ్యక్తులకు / సంస్థలకు ముందు తెలియకుండా చేయబడుతుంది.

12. ఇంతేగాక, రాష్ట్ర / కేంద్రపాలితప్రాంత, యు ఏ పి ఏ నోడల్ అధికారి, నిర్దేశిత వ్యక్తుల/సంస్థలయొక్క నిధులు, విత్త సంపద, ఆర్థిక వనరులు, తత్సంబంధిత సేవలు, ఆదేశానికి జతపరచిన షెడ్యూలులోని జాబితాలోగల వ్యక్తులకు /సంస్థలకు లేక ఉగ్రవాదులకు/ ఉగ్రవాదులుగా అనుమానిస్తున్నవారికి, అందకుండా నిషేధించుటకు, నిర్దేశిత వ్యక్తుల లావాదేవీలు / ఖాతాలు పర్యవేక్షణకు, ఏర్పాటు చేయవలెను.

**విదేశాలనుండి, ఐక్య రాజ్య సమితి, భద్రతామండలి, తీర్మానం 1373, 2001 క్రింద అందిన అభ్యర్ధనల అమలు. (Implementation of Requests Received from Foreign Countries under UN, Security Council Resolution 1373 of 2001)**

13. ఉగ్రవాద చర్యలు జరిపిన/జరుపుటకు ప్రయత్నించిన; పాల్గొన్న/పాల్గొనేవారికి సహకరించిన సంస్థల; ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని వారి అధీనంలోగల వ్యక్తుల/ సంస్థల లేక వారి ఆదేశాలమేరకు ఉగ్రవాద చర్యలు జరిపే వ్యక్తుల/సంస్థల యొక్క నిధులు ఇతర ఆస్తులను (ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని అట్టి వ్యక్తుల, సంస్థల ఆస్తులద్వారా పొందిన), తక్షణమే స్తంభింపచేసే బాధ్యత, ఐక్యరాజ్య సమితి, తీర్మానం 1373, అన్ని దేశాలపై విధిస్తుంది. ప్రతి దేశానికీ, నిధులు/ ఆస్తులూ స్తంభింపజేయవలసిన వ్యక్తుల/సంస్థలను నిర్ణయించే అధికారము కలదు. ఇంతేగాక, దేశాలమధ్య సహకారం కొరకు, ఇతర దేశాలలో చేపట్టిన, సదరు చర్యలు పరిశీలించి, అట్టి చర్యలు అమలుపరచవలెను.

14. ఐక్యరాజ్య సమితి తీర్మానం 1373 క్రింద, విదేశాలనుండి, ఆస్తుల స్తంభనకై వచ్చిన అభ్యర్ధనలను, విదేశీ మంత్రిత్వ శాఖ పరిశీలించి, వారి వ్యాఖ్యలతో, IS-I శాఖ యు ఏ పి ఏ, నోడల్ అధికారికి, ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపుతారు.

15. IS-I విభాగం, MHA, యొక్క UAPA నోడల్ అధికారి, వర్తించే చట్ట నిబంధనల అనుసారం, అభ్యర్ధనలో పేర్కొన్న వ్యక్తి /సంస్థ, ఉగ్రవాది / ఉగ్రవాద చర్యలకు /సంస్థలకు ఆర్థిక సహాయమందించే వ్యక్తి / సంస్థ అని రుజువుచేసుకొనుటకు దర్యాప్తు జరిపించును. ఈ దర్యాప్తు 5 పని దినాలలోపుగా పూర్తికావలెను. ఈ విషయం రూఢిపరచుకొన్న తరువాత, నోడల్ అధికారులకు, నియంత్రణాధికారులకు, FIU-IND మరియు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల నోడల్ అధికారులకు, అభ్యర్ధన, ఎలక్ట్రానిక్ విధానంలో పంపబడుతుంది. అందులో తెలిపిన పేర్లు, 'నిర్దేశిత వ్యక్తులు / సంస్థలుగా' పరిగణింపబడతారు.

16. పైన వివరించిన నోడల్ అధికారులు, IS-I విభాగం, యు ఏ పి ఏ, నోడల్ అధికారినుండి అభ్యర్ధన అందిన వెంటనే, పైన పేరాలు 4 నుండి 12లో వివరించిన చర్యలు చేపట్టవలెను. స్తంభన ఆదేశాలు, నిర్దేశిత వ్యక్తులకు/సంస్థలకు ముందుగా తెలియకుండా జారీచేయవలెను.

**నిధుల/ఆస్తుల స్తంభనకు జారీచేసిన ఆదేశాలలోని వ్యక్తులు/సంస్థలు, వాస్తవంగా నిర్దేశిత వ్యక్తులు కాదని దర్యాప్తులో వెల్లడయినప్పుడు, ఆదేశాలు ఉపసంహరించుటకు విధానం (Procedure for Un-freezing of Funds, Financial Assets or Economic Resources or Related Services of Individuals/Entities inadvertently affected by the Freezing Mechanism upon Verification that the Person or Entity is not a Designated Person)**

17. ఎవరేని వ్యక్తి లేక సంస్థ వారి నిధులు, విత్త సంపద, ఆర్థిక వనరులు, పొరపాటున స్తంభింపచేయబడినవని రుజువు చేయుటకు తగిన ఆధారాలతో, సంబంధిత బ్యాంకుకు, సెబి (SEBI) నియంత్రణలోగల స్టాక్ ఎక్స్చేంజిలకు, బీమా కంపెనీల నియంత్రణలోగల డిపాజిటరీలకు, మధ్యవర్తులకు, రిజిస్ట్రార్ (స్థిరాస్తుల) మరియు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల నోడల్ అధికారులకు, వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేయవలెను.

18. బ్యాంకులు, సెబి నియంత్రణలోగల స్టాక్ ఎక్స్చేంజిలు, బీమా కంపెనీల నియంత్రణలోగల డిపాజిటరీలు, మధ్యవర్తులు, రిజిస్ట్రార్ (స్థిరాస్తులు) మరియు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల నోడల్ అధికారులు, పైన తెలిపిన దరఖాస్తులను, రెండు పనిదినాలలోగా, IS-I విభాగం, ఎమ్ ఎచ్ ఏకు, పంపవలెను. (సంపర్క వివరాలు పేరాగ్రాఫ్ 4 (ii) లో పేర్కొనబడినవి)

19. నోడల్ అధికారిగాఉన్న, జాయంట్ సెక్రటరీ, (IS-I), MHA, వ్యక్తులు/సంస్థలు సమర్పించిన రుజువుల ఆధారంగా విచారణ జరిపించి, పొరపాటు జరిగినదని తృప్తి చెందితే, 15 పనిదినాల లోగా, అట్టి దరఖాస్తుదారుల, నిధులు, విత్త సంపద, ఆర్థిక వనరులు, తదితర సేవలు స్తంభింప చేయమని జారీచేసిన ఆదేశాలను, ఉపసంహరించలెను (unfreeze). ఈ విషయం, సంబంధిత బ్యాంకుకు, సెబి నియంత్రణలోనున్న స్టాక్ ఎక్స్చేంజిలు, బీమా కంపెనీల నియంత్రణలోనున్న డిపాజిటరీలు, మధ్యవర్తులకు, రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల నోడల్ అధికారులకు తెలియపరచవలెను. ఏవయినా కారణాల వల్ల ఉపసంహరణ ఆదేశాలు 15 పని దినాల్లోగా జారీచేయుట సాధ్యపడనిచో, IS-I విభాగం, నోడల్ అధికారి, దరఖాస్తుదారుకు తెలియపరచవలెను. **చట్టవిరుద్ధ కార్యకలాపాలు (నిరోధన) చట్టం, సెక్షన్ 51A క్రింద**

